



■ బట్టబయలైన మానవ అక్రమ రవాణా ముఠా గుట్టు!
■ బెజ్జూరు నుంచి ఇద్దరి తరలింపు ■ మధ్యప్రదేశ్‌లో విక్రయించిన ముఠా సభ్యులు
■ పెళ్లి పేరిట ఒక్కొక్కరిని రూ. 2.50 లక్షలకు అమ్మేసిన వైనం
■ పోలీసుల అదుపులోకి నిందితులను ■ బయటపడుతున్న చీకటి కోణం
■ మధ్యప్రదేశ్‌కు ఆసిఫాబాద్ జిల్లా యువతుల అక్రమ రవాణా

# ఏజెన్సీలో 'మానవ వేట'

11


# ప్రభాత సమాచారం
https: epaper. prabhathasamacharam.com
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్
■ శుక్రవారం | 20 మార్చి 2026 | ■ 20 పేజీలు


08



## కరుణించేనా?
# భట్టి బడ్జెట్‌పై ఆశలు
## నిధులిచ్చేనా?

■ నేడు బడ్జెట్ ప్రవేశపెట్టనున్న 'భట్టి'
■ గతేడాది కేటాయింపులు అంతంతే
■ మెరుగుపడని విద్య, వైద్యారోగ్యం, ఉపాధి
■ అసంపూర్తిగా సాగునీటి ప్రాజెక్టులు
■ వంతెనలు లేక రాకపోకలకు ఇబ్బందులు
■ ఈ బడ్జెట్‌పైనే జిల్లావాసుల ఆశలు
■ ఇప్పటికే ప్రతిపాదనలు పంపిన ఎమ్మెల్యేలు
■ ఉమ్మడి జిల్లాపై వరాల జల్లు కురిపించేనా?

కాంగ్రెస్ సర్కార్ శుక్రవారం అసెంబ్లీలో రాష్ట్ర బడ్జెట్ ప్రవేశ పెట్టనుంది. డిప్యూటీ సీఎం, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క ఈ పద్దు చదవనున్నారు. బడ్జెట్‌లో జిల్లాకు ఒనగూరే చర్యలు ఏవైనా ఉంటాయా.. అని జిల్లా ప్రజలు గంపెడాశలు పెట్టుకున్నారు. గతేడాది బడ్జెట్‌లో నామమాత్రంగా జిల్లాకు కేటాయింపులు జరిగినా ఒక్క రూపాయి కూడా విడుదల కాలేదు. నేటి బడ్జెట్‌పై జిల్లా ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. ప్రధానంగా ఏళ్లుగా ఎన్నో ప్రాజెక్టు పెండింగ్‌లో ఉన్నాయి. వాటికి నిధులు కేటాయిస్తారా.. అనేది చూడాల్సిందే. కొన్ని ప్రాజెక్టు అసంపూర్తిగా ఉండగా, మరికొన్ని ప్రారంభించాల్సి ఉంది. రహదారులు, బ్రిడ్జీల నిర్మాణంపై ప్రజలు ఆశలు పెట్టుకున్నారు.



## 'శ్రీపరాభవ' విజయీభవ

■ వైభవంగా 'శ్రీపరాభవ' వేడుకలు ■ ఆలయాల్లో పంచాగ శ్రవణం ■ ఇంటింటా సందడి
■ భక్తులతో పోటెత్తిన ఆలయాలు ■ పంచాంగ శ్రవణంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు
■ పశువులకు కాడి కట్టి గ్రామ పొలిమేరలో దేవతలకు ప్రత్యేక పూజలు చేసిన రైతులు
■ బసవన్నలకు భక్ష్యాలు తినిపించి నాగళ్లతో పొలం దున్నిన అన్నదాతలు..



## ఉమ్మడి జిల్లాకు 13మంది తహసీల్దార్లు

ప్రమోషన్ కల్పిస్తూ జిల్లాలకు కేటాయింపు

## ముస్లిం సోదరులకు పవిత్ర మాసం 'రంజాన్'

మంత్రి వివేకానంద

5

## శంకర్ లొద్దిలో భక్తిజన సంద్రం

■ సరిహద్దుల్లో ఉగాది సంబరాలు
■ దర్శనానికి పోటెత్తిన సేవాలాల్ భక్తులు
■ బంజారాల ఐక్యతే లక్ష్యం
■ హక్కుల సాధన కోసం 10 కోట్ల మంది ఏకం
■ మహారాష్ట్ర మంత్రి సంజయ్
■ క్షేత్ర అభివృద్ధికి హామీ

3లో

తెలంగాణ, మహారాష్ట్రలోని పవిత్ర పుణ్యక్షేత్రమైన శంకర్‌లొద్దిలో భక్తుల సందడి



# పిచ్చుకా.. ఏదీ నీ కిచ..కిచ..!



■ అంతరించిపోతున్న పక్షిజాతి ■ కొన్నేళ్లలో మొత్తం కనుమరుగు..
■ రేడియేషన్, పొలాల్లో వాడుతున్న క్రిమిసంహారక మందుల ప్రభావం
■ ఆందోళన చెందుతున్న పక్షి ప్రేమికులు ■ సంరక్షించుకోవాలని పిలుపు
■ రైతులతో విడదీయని అనుబంధం ■ నేడు ఊర పిచ్చుకల దినోత్సవం

తెల్లవారకముందే చెట్లమీద కిచకిచలు పలుకుతూ సూర్యోదయానికి స్వాగతాలు.. అందరూ పనులకు సమాయత్తం కావాలన్న సూచనలు.. పంట చేళ్లలోనూ, కల్లాలలోనూ.. ఇంటి ముంగిట వాటి కిచకిచరావాలె.. పిల్లలకు, పెద్దలకు వాటి అరుపులు ఉత్సాహం.. ఆనందాన్ని కనిపించేది.. అవే పిచ్చుకలు. ఒకనాడు పల్లె, పట్టణం అన్న తేడాలు లేకుండా అంతటా తమదే రాజ్యం అన్న చందంగా వ్యవహరించేవి. రైతన్న పంట పండగానే వరి, జొన్న, సజ్జ వంటి కంకులను తనకు మేలు చేస్తున్న ఊర పిచ్చుకల కోసమని తన ఇళ్లలో వేలాడదీసేవారు. అటువంటి ప్రాధాన్యత కలిగిన పిచ్చుకలు నేడు తమ ఉనికిని కోల్పోతూ అక్కడక్కడ మాత్రమే కనిపిస్తున్నాయి.. ప్రకృతిలో మానవ జీవితంతో విడదీయని అనుబంధాన్ని కలిగి ఉండే ఊర పిచ్చుకల దినోత్సవం సందర్భంగా 'ప్రభాత సమాచారం' కథనం10లో



# గోపాలకృష్ణ మఠంలో ఘనంగా ఉగాది సంబరాలు

■ పూజల్లో పాల్గొన్న కలెక్టర్, ఎస్పీ! ■ శ్రీ పరాభవ నామ సంవత్సర వేడుకలతో పులకించిన ఆధ్యాత్మిక క్షేత్రం
■ సత్యభామ రుక్మిణి, సంతోషిమాత ఆలయాల్లో ■ కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ అఖిల్ మహాజన్ ప్రత్యేక ప్రార్థనలు
■ నూతన పంచాంగం ఆవిష్కరణ ■ భక్తులకు స్వయంగా ఉగాది పచ్చడి పంపిణీ చేసిన అధికారులు.
■ అన్నమయ్య సంకీర్తనలు, చిన్నారుల నృత్యాలతో అలరించిన వేడుకలు

**ఆదిలాబాద్, మార్చి 19 (ప్రభాత సమాచారం)**

శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని స్థానిక గోపాలకృష్ణ మఠం ఆధ్యాత్మిక శోభతో విరాజిల్లింది. ఈ వేడుకల్లో జిల్లా కలెక్టర్ రాజర్షిషా, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మఠం ఆవరణలోని సత్యభామ రుక్మిణి, సంతోషిమాత, మహాలక్ష్మి ఆలయాలను కలెక్టర్, ఎస్పీ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వారికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. శాస్త్రోక్తంగా జరిగిన పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న వారు, జిల్లా ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించారు. అనంతరం ఆలయ పీఠాధిపతి యోగానంద సరస్వతి చేతుల మీదుగా తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, ఎస్పీ అఖిల్ మహాజన్ జిల్లా ప్రజలందరికీ 'శ్రీ పరాభవ నామ సంవత్సర' ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. కొత్త సంవత్సరం అందరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని వారు ఆకాంక్షించారు. అనంతరం భక్తులకు ఉగాది పచ్చడిని, ప్రసాదాలను వారు స్వయంగా పంపిణీ చేసి నూతన పంచాంగం పుస్తకాన్ని





ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చిన్నారులు సాంస్కృతిక కార్యక్రమాలు, భక్తులు అన్నమయ్య సంకీర్తనలు పాడారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ జీవన్ రెడ్డి, సిఐ సునీల్ కుమార్ లతో పాటు సనాతన హిందూ ఉత్సవ సమితి అధ్యక్షులు ప్రమోద్ కుమార్ ఖత్రి, సభ్యులు వి.రవీందర్, కె.రవీందర్, రాజు, నర్సోజి, అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కోతులకు 'చింపాంజీ' షాక్... సర్పంచ్ ఐడియా అదుర్స్



■ కోతుల గుంపును తరిమికొట్టేందుకు చింపాంజీ వేషధారణలో యువకులు
■ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయ పరిసరాల్లో కోతుల అల్లరికి చెక్ ■ భయాందోళనలో ఉన్న జనం
■ సర్పంచ్ వెంకట్రాములు సమయస్ఫూర్తికి ప్రశంసలు

**ఖానాపూర్, మార్చి 19 (ప్రభాత సమాచారం)**

ఖానాపూర్ మండలంలోని సూర్జాపూర్ గ్రామా ల్లోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి వస్తున్న భక్తులకు, గ్రామస్తులకు కోతులు బెడద అంత ఇంత కాదు. వెంకటేశ్వర స్వామి ఆలయానికి వచ్చిన భక్తులు ఆలయ ప్రదక్షిణ చేయడానికి వెళ్లే భక్తులు కోతులు భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. అంతే కాకుండా ఆలయం తలుపు తెరిచి ఉంటే ఆలయంలోకి చొరబడి భక్తుల పై దాడి చేస్తున్నాయని పూజారి అనీష్ తెలిపారు. గ్రామంలోని మహిళలపై, పిల్లల పై కోతుల దాడి చేసిన సంఘటనలు కూడా ఉన్నాయి. కోతుల బారిన గాయాలు పాలైన గ్రామస్తులు ఇంటి నుండి బయటకు వెళ్లాలంటే భయాందోళనకు గురవుతున్నారు. కోతుల బారి నుంచి కాపాడాలని గ్రామ సర్పంచ్ బక్కశెట్టి వెంకట్రాములుకు గ్రామస్తులు కోరగా, సర్పంచ్ గ్రామం నుండి కోతులను తరలించేందుకు వినూత్న ఆలోచన చేశా రు. పిల్లలతో చింపాంజీ వేషధారణ వేయించి కోతులను గ్రామం నుంచి తరలించేందుకు ఐడియా బాగుందని కొనియాడుతున్నారు.

## వినూత్నంగా ఉగాది వేడుకలు

**కుభీర్, మార్చి 19 (ప్రభాత సమాచారం)**

ఉగాది పండుగను రైతులు గురువారం ఆనందోత్సవాల మధ్య సంబరంగా జరుపుకున్నారు. పరాభవ నామ ఉగాదిని ఈ ఏడాది కాస్త డిఫరెంట్‌గా జరుపుకోవాల్సి వచ్చిందని ఆ గ్రామ రైతులు చెబుతున్నారు. ఎప్పుడైనా సూర్యోదయానికి కంటే ముందే చేనులోకి వెళ్లి కొత్త పనులకు శ్రీకారం చుట్టేవాళ్లమని.. కానీ ఈ ఉగాది పండుగను ఉదయం 7 గంటల తర్వాతనే శుభ ముహూర్తం ఉండడంతో తెల్లవారిన తరువాతనే వెళ్లాల్సి వచ్చిందని రైతులు అంటున్నారు. సూర్యోదయానికి ముందు వెళితే ఒక రకమైన పండగ థ్రిల్లుంటే, పరాభవ నామ సంవత్సరంలో మరో రకమైన థ్రిల్ చూశామంటున్నారు. ఏదేమైనా ఇవాళ ఉగాది పండుగను పురస్కరించుకొని కుటుంబ సభ్యులు బంధుమిత్రులతో చేనుకి వెళ్లి సంబరంగా పనులకు శ్రీకారం చుట్టి ఆనందంగా విందు భోజనాలు చేశారు. ఇక, పంచాంగ శ్రవణానికి సిద్ధమయ్యారు.

# మరణంలోనూ వెలుగులు నింపిన వర్షిత

## నేత్రదానంతో ఆదర్శంగా నిలిచిన కుటుంబ సభ్యులు



**బెల్లంపల్లి, మార్చి 19 (ప్రభాత సమాచారం)**

బెల్లంపల్లి పట్టణం సుభాష్ నగర్ బస్తికి చెందిన లింగంపల్లి వర్షిత అకాల మరణం ఆ కుటుంబంలో తీరని శోకాన్ని నింపింది. అయితే, పుట్టెడు దుఃఖంలో ఉండి కూడా ఆ కుటుంబం తీసుకున్న నిర్ణయం సమాజానికి స్ఫూర్తిదాయకంగా నిలిచింది. వర్షిత మరణించినా, ఆమె కళ్లు ఈ ప్రపంచాన్ని చూడాలనే గొప్ప సంకల్పంతో కుటుంబ సభ్యులు ఆమె నేత్రాలను దానం చేశారు. సుభాష్ నగర్ నివాసి అయిన వర్షిత మరణవార్త తెలియగానే స్థానికంగా విషాద ఛాయలు అలుముకున్నాయి. ఈ కష్ట సమయంలోనూ సామాజిక బాధ్యతను మరవని ఆమె కుటుంబ సభ్యులు, నేత్రదానం చేసేందుకు అంగీకరించారు. తమ బిడ్డ భౌతికంగా దూరమైనా, ఆమె కళ్ల ద్వారా మరో ఇద్దరి జీవితాల్లో వెలుగులు నిండాలి" అని వారు తీసుకున్న నిర్ణయంపై పట్టణ ప్రజలు ప్రశంసలు కురిపిస్తున్నారు. వర్షిత నేత్రదానం చేయడం ద్వారా ఎంతో మందికి ఆదర్శంగా నిలిచారని బెల్లంపల్లి మున్సిపల్ చైర్మన్ దావ స్వాతి రమేష్ కొనియాడారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, ఆ కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వర్షిత కుటుంబాన్ని స్ఫూర్తిగా తీసుకుని, ప్రతి ఒక్కరూ అవయవదానానికి ముందుకు రావాలని, తద్వారా మరికొందరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని సామాజిక కార్యకర్తలు కోరుతున్నారు.

# పేలుడు పదార్థాలను అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు

**ఆసిఫాబాద్, మార్చి 19 (ప్రభాత సమాచారం)**

పేలుడు పదార్థాలను అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు ఉంటాయని జైనూర్ సీఐ రమేష్ హెచ్చరించారు. మహారాష్ట్ర, నాందేడ్ జిల్లా ఇస్లాపూర్ గ్రామానికి చెందిన కిషన్ లాల్ జాట్, అజయ్ పాల్ జాట్, ఆశిష్ జైస్వాల్ ముగ్గురు ఎలాంటి అనుమతులు లేకుండా బావుల్లో రాళ్లు పేల్చేందుకు పేలుడు పదార్థాలను తరలిస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. భారీ పేలుడు పదార్థాలతో పాటు వాహనాన్ని పోలీసులు స్వాధీనం చేసుకుని ముగ్గురిని పై కేసు నమోదు చేసినట్టు తెలిపారు. పేలుడు పదార్థాల అక్రమ వినియోగం, నిల్వ, రవాణా వంటి చర్యలు అత్యంత ప్రమాదకర మైనవి అన్నారు. ప్రజల ప్రాణాలకు, ఆస్తులకు తీవ్రమైన ముప్పు కలిగిస్తాయని చెప్పారు. అనుమతులు లేకుండా పేలుడు అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు ఉంటాయని సీఐ హెచ్చరించారు.





# కట్నాలకు కాలం చెల్లింది

**వాంకిడి మండలంలో సంచలన తీర్మానం!"**
**ఆరు గ్రామాల్లో వినూత్న నిర్ణయం**
**సోనాపూర్ పంచాయతీ పరిధిలో**
**కట్నకానుకలపై సంపూర్ణ నిషేధం**
**నిబంధనలు ఉల్లంఘిస్తే రూ. 5 వేల జరిమానా**
**గ్రామ సర్పంచ్ పంద్రం సురేష్ కీలక ప్రకటన.**
**ఆర్థిక భారం తగ్గించేందుకే స్వచ్ఛంద విరాళాల పద్ధతి**

**వాంకిడి, మార్చి 19 (ప్రభాత సమాచారం)**

ఆ గ్రామాల్లో ఆశ్చర్యకరమైన ఘటన వెలుగుచూసింది. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలంలోని సోనాపూర్ గ్రామ పంచాయతీలోని గణేష్ పూర్, చిచ్పల్లి, రోహిణి గూడ, పూనగూడ, పిట్టగూడ, దోడ్డిగూడ ఆరు గ్రామాల్లో సర్పంచ్ పంద్రం సురేష్ ఆధ్వర్యంలో వివాహ వేడుకల్లో కట్న కానుకలు నిషేధిస్తూ గ్రామస్తులు తీర్మానం చేశారు. వివాహ వేడుకల్లో కట్న కానుకలు తీసుకోవడం వల్ల పెద కుటుంబాల పై తీవ్ర ఆర్థిక భారం పడుతుందని చెప్పారు. దాన్ని తగ్గించడానికి గ్రామస్తులంతా కలిసి పెళ్లిళ్లలో కట్న కానుకలు తీసుకోవద్దని.. వధూవరులకు కేవలం స్వచ్ఛందంగా విరాళాలు మాత్రమే ఇవ్వాలని సమావేశంలో తీర్మానం చేశామని తెలిపారు. ఎవరైనా కట్న కానుకలు ఇస్తే రూ.5వేల జరిమానా విధిస్తామని తెలిపారు. ఈ నిర్ణయాన్ని పలువురు స్వాగతించి హర్షం వ్యక్తం చేశారు.

## రెండు ట్రాక్టర్లు సీజ్ డ్రైవర్లపై కేసు నమోదు

**రెబ్బెన, మార్చి 19 (ప్రభాత సమాచారం)**

కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలంలో గురువారం ఉదయం వాహనాల తనిఖీల్లో అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పోలీసులు పట్టుకున్నారు. వాహనాల డ్రైవర్లు బట్టమేకల తిరుపతి, రేగళ్ల సునీల్‌తో పాటు యజమానులు సుధాకర్, శంకర్లపై కేసులు నమోదు చేసినట్లు ఎస్సై వెంకటకృష్ణ తెలిపారు. ఈ ఘటన అక్రమ ఇసుక రవాణాపై పోలీసుల చర్యలను తెలియజేస్తుంది.



# శంకర్ లొద్దిలో భక్తిజన సంద్రం

- సరిహద్దుల్లో ఉగాది సంబరాలు - తెలంగాణ, మహారాష్ట్రల నుంచి పోటెత్తిన సేవాలాల్ భక్తులు
- శివలింగ దర్శనానికి బారులు - బంజారాల ఐక్యతే లక్ష్యం - హక్కుల సాధన కోసం 10 కోట్ల మంది ఏకం
- మహారాష్ట్ర మంత్రి సంజయ్ - క్షేత్ర అభివృద్ధికి హామీ - శంకర్ లొద్ది, పొరాదేవి క్షేత్రాల అభివృద్ధికి నిధులు
- నియోజకవర్గ సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే దేవ్‌రావు దాదా హామీ - భక్తుల కోసం భారీ ఏర్పాట్లు
- పోలీసుల పటిష్ట బందోబస్తు మధ్య వైభవంగా వేడుకలు

**కెరమెరి, మార్చి 19 (ప్రభాత సమాచారం)**

మండలంలోని తెలంగాణ-మహారాష్ట్ర సరిహద్దున ఉన్న శంకర్‌లొద్ది ప్రాంతం ఉగాది పర్వదినంన భక్త జన సంద్రంగా మారింది. తెలంగాణ, మహారాష్ట్రల నుంచి పెద్ద సంఖ్యలో సేవాలాల్ భక్తులు తరలి వచ్చి గృహంలోని శివలింగంను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన మహారాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి సంజయ్ రాథోడ్ మాట్లాడుతూ బంజారాల హక్కుల సాధన కోసం దేశంలో ఉన్న 10 కోట్ల బంజారాలు ఐక్యంగా ఉంది తమ హక్కులను సాధించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. గుడిపహాడ్ పండుగ (ఉగాది) రోజున పవిత్ర పుణ్యక్షేత్రమైన శంకర్‌లొద్దిని దర్శించుకోవడం పూర్వజన్మ పుణ్యమన్నారు. శంకర్‌లొద్దిలో అన్ని ఏర్పాట్లకు మహారాష్ట్ర నిధులు వెచ్చించి అభివృద్ధి చేస్తామని చెప్పారు. శంకర్‌లొద్దిలో బంజారాల ఆధ్యాత్మిక గురువులు ప్రేంసింగ్ మహారాజ్, రాంసింగ్ మహారాజ్‌లు తపస్సు చేసిన పుణ్యభూమి అని ఈ ప్రాంతాన్ని లంబాడాలు ఆధ్యాత్మిక కేంద్రంగా భావిస్తారన్నారు. అలాగే పొరాదేవి క్షేత్రాన్ని సైతం బంజారాల కాశీగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని అన్నారు. రాజూరా ఎమ్మెల్యే దేవ్‌రావు దాదా మాట్లాడుతూ తన నియోజక వర్గంలోని శంకర్‌లొద్ది క్షేత్రంలో భక్తుల ఇబ్బందులు తొలగించేందుకు తన నిధుల నుంచి అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. అలాగే ఈ ప్రాంత రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఈ ప్రాంతంలో సాగునీటి వసతి కల్పించేందుకు లిఫ్ట్ ఇరిగేషన్‌లు ఏర్పాటు చేసి ఈ ప్రాంతాన్ని వ్యవసాయ పరంగా అభివృద్ధి చేస్తామన్నారు. రాథోడ్ శంకర్‌నాయక్ ఆధ్వర్యంలో అన్నదానం ఏర్పాటు చేశారు. వెంకట్రాంనాయక్ ఆధ్వర్యంలో తాగునీటి వసతి కల్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నియోజక వర్గ ఇన్‌చార్జి శ్యాంనాయక్, బీజేపీ నిర్మల్ జిల్లా అధ్యక్షుడు రితీష్‌రాథోడ్, రూప్‌లాల్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా చిత్తరంజన్ ఆధ్వర్యంలో సీఐలు సత్యనారాయణ, రమేష్‌తో పాటు ఎస్సైలు, పోలీసులు బందోబస్తు నిర్వహించారు.




## చట్టాన్ని ఎవరు కూడా చేతిలోకి తీసుకోవద్దు

### ఆదిలాబాద్ టూ టౌన్ ఇన్స్పెక్టర్ నాగరాజు

**ఆదిలాబాద్, మార్చి 19 (ప్రభాత సమాచారం)**

ఆదిలాబాద్ టు టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో దాడి చేసిన కేసులో పలువురిపై నమోదు చేసినట్లు టూటౌన్ సీఐ నాగరాజు తెలిపారు. ఆదిలాబాద్ పట్టణంలోని షాద్‌నగర్‌కు చెందిన తౌఫిక్ ఉల్లాఖాన్ వేదాంత్ అకాడమీ వద్ద ఉండగా, పట్టణానికి చెందిన బండారి సంతోష్, కార్తిక్, అక్షయ్‌తో పాటు మరికొంత మంది వ్యక్తులు అతని వద్దకు వెళ్లి యువతుల ఫొటోలు సెల్‌ఫోన్‌లో ఉన్నాయని ఫోన్ లాక్కున్నారు. అతనిపై చెయ్యి చేసుకున్నారు. దీంతో బాధితుడు టూటౌన్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, గురువారం కేసు నమోదు చేసినట్లు సీఐ వివరించారు. ఇదిలా ఉండగా, తౌఫిఖ్ ఉల్లాఖాన్ ఫోన్‌లో అకాడమీ యువతుల ఫొటోలు ఉండడంతో, షీటీమ్ బృందానికి సమాచారం అందించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఎవరైనా చట్టాన్ని చేతిలోకి తీసుకోవద్దని, ఏదైన ఉంటే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. యువతులు, మహిళలకు సంబంధించిన ఫొటోలు వారికి తెలియకుండా తీయవద్దని, సెల్‌ఫోన్‌లో ఉంచవద్దని పేర్కొన్నారు.

## జిల్లాలో గ్యాస్ సిలిండర్‌ల కొరత లేదు

### ప్రజలు గ్యాస్ కొరత పుకార్లను నమ్మవదు

### ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్, మార్చి 19 (ప్రభాత సమాచారం)**



జిల్లాలో డొమెస్టిక్, కమర్షియల్ గ్యాస్ సిలిండర్లకు ఎటువంటి కొరత లేదని జిల్లా కలెక్టర్ రాజర్షి షా స్పష్టం చేశారు. అన్ని గ్యాస్ ఏజెన్సీలలో తగినంత గ్యాస్ అందుబాటులో ఉందని తెలిపారు. గ్యాస్ సిలిండర్లను బుక్ చేసుకున్నవారికి నిర్ణీత సమయంలోపల సిలిండర్లను ప్రజలకు డోర్ డెలివరీ చేస్తున్నట్లు వివరించారు. ఇప్పటికే గ్యాస్ సిలిండర్ల ఏజెన్సీ లతో సమావేశం నిర్వహించి, ప్రజలకు సరిపడినన్ని సిలిండర్లను సాఫీగా పంపిణీ చేసే విధంగా స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామని పేర్కొన్నారు. ప్రజలు ఎవరు గ్యాస్ కొరత అని వస్తున్న అసత్య వార్తలను, పుకార్లను నమ్మవద్దని, సమస్యలు, సందేహాల నివృత్తి కోసం కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 1800 425 1939ను సంప్రదించాలని కలెక్టర్ తెలిపారు.

## పీసిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉగాది పచ్చడి పంపిణీ



**జన్నారం, మార్చి 19 (ప్రభాత సమాచారం)**

పూర్ణచంద్రరావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉగాది పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని గురువారం జన్నారం మండల కేంద్రంలో ఉగాది పచ్చడిని పంపిణీ చేశారు. ముందుగా ఫౌండేషన్ ఆధ్వర్యంలో వేద పండితులు మాసం రాజన్న పూజలు నిర్వహించారు. అనంతరం పచ్చడితోపాటు బూరెలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పి సి ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ముడుగు ప్రవీణ్ కుమార్, పొనకల్ ఉపసర్పంచ్ అప్పాల జలపతి, పొనకల్ మాజీ ఎంపిటిసి రాగుల శంకర్, బిజెపి మండల మాజీ అధ్యక్షులు గోలిచందు, బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి సులువ జనార్ధన్ , మాజీ కో ఆప్షన్ సభ్యులు మున్వర్ అలీ ఖాన్, కాంగ్రెస్ జిల్లా నాయకులు ముత్యం రాజన్న, ఫౌండేషన్ సభ్యులు బీన వేణి గంగన్న యాదవ్, చింతల సతీష్, తిరుపతి, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.




### నాగలి పట్టి 'కేసీఆర్ సారే కావాలి

## మళ్లీ కారే రావాలి

**ఇచ్చోడ, మార్చి 19 (ప్రభాత సమాచారం)**

ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలం ముక్రా(కే) గ్రామ రైతులు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పుష్పాభిషేకం చేస్తూ పాలాభిషేకం చేశారు. రెండేళ్లకుపైగా కాంగ్రెస్ పాలనలో రైతు భరోసా లేక, రుణమాఫీ కాక, కరెంట్ సరిగ్గా రాక తమ బతుకులు ఆగమయ్యాయని.. మళ్లీ కేసీఆర్ వస్తేనే రైతులకు నిజమైన పండగ అని అంటున్నారు. ముక్రా (కే) రైతులు నాగలి పట్టి మళ్లీ పల్లె పల్లెన సంక్షేమ పథకాలు అందాలంటే 'కేసీఆర్ సారే కావాలి.. మళ్లీ కారే రావాలి..' 'రైతు బాంధవుడా మళ్లీ మీరే రావాలి..' అంటూ ఫ్లెక్సీలు పట్టుకుని నినాదాలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం డిక్లరేషన్ పేరుతో రైతులను మోసం చేసిందని.. కేసీఆర్ పాలనలో టింగ్ టింగ్ అంటూ రైతులకు రైతు బంధు వచ్చేదని.. కాంగ్రెస్ పాలనలో మాత్రం పథకాలు కాగితాలకే పరిమితమయ్యారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గాడ్గే మీనాక్షి, మాజీ ఎంపీటీసీ గాడ్గే సుభాష్, విట్టల్, దత్త, వెంకటి, సంతోష్, మారుతి, రావ్ సాబ్, మహిళలు పాల్గొన్నారు.




## జాటోత్ టాను నాయక్ పోరాటం ఆదర్శనీయం

**ఉట్నూర్, మార్చి 19 (ప్రభాత సమాచారం)**



గడిల పాలనకు వ్యతిరేకంగా విసునూర్ దేశముఖ్ దొరల పాలనకు, నిజాం నవాబు దౌర్జన్యాలకు వ్యతిరేకంగా భూమి, భుక్తి, విముక్తి కోసం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు జాటోత్ టాను నాయక్ చేసిన పోరాటం ఆదర్శనీయమని లంబాడా నాయకులు అన్నారు. గురువారం ఉట్నూర్ పట్టణంలోని పాత ఉట్నూరు ఎన్.ఆర్. నగర్‌లో జాటోత్ టాను నాయక్ 76వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. లంబాడా జాతి ఆణిముత్యాలను స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. వారి స్ఫూర్తితో రాజ్యాంగబద్ధ హక్కులను సాధించుకొని, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పొందాలని, అలాగే భూమిలేని గిరిజనులందరికీ మూడు ఎకరాల భూమి కొనుగోలు చేసి, పంపిణీ చేయాలన్నారు. జాటోత్ టాను నాయక్ పోరాట స్ఫూర్తిని సజీవంగా ఉంచడానికి ఆయన విగ్రహాన్ని పాత ఉట్నూరులో ఏర్పాటు చేయడానికి సన్నాహాలు చేస్తామని, దానికి జాతి ప్రజలందరూ తోడ్పాటునందించాలన్నారు. టాను నాయక్‌ని లంబాడా సమాజం ఆదర్శంగా తీసుకోవాలనీ సూచించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్ధన్, ప్రజా సంఘాల జేఏసీ ఉమ్మడి జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నేతావత్ రాందాస్ నాయక్, బానోత్ రామారావు, లంబాడి జేఏసీ ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ జగన్ నాయక్, అడ్వకేట్, సలహదారులు జాదవ్ రామ్ కిషన్ నాయక్, దేవిదాస్, విజయ్ కుమార్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడిగా రాందాస్

**నిర్మల్, మార్చి 19 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ జిల్లా కేంద్రంలో ఇటీవల కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులుగా మామడ మండలం గాయిపల్లి మాజీ సర్పంచ్ రాందాస్‌ని నియమించారు. ఈ సందర్భంగా రాందాస్ మాట్లాడుతూ పార్టీకి ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని, పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. తనను నమ్మి ఉపాధ్యక్ష పదవి ఇచ్చిన పిసిసి చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్‌కు ధన్యవాదాలు తెలిపారు.



### ఒక కెమెరా వంద మంది
# పోలీసులతో సమానం





**తలమడుగు, మార్చి 19 (ప్రభాత సమాచారం)**
జిల్లాలో శాంతి భద్రతలను మరింత బలోపేతం చేయడానికి సాంకేతిక పరిజ్ఞానం వినియోగం అత్యంత అవసరమని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ తెలిపారు. ఆధునిక కాలంలో నేరాల స్వరూపం మారుతున్న నేపథ్యంలో, పోలీసు వ్యవస్థకు తోడ్పడే విధంగా ప్రజలు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. "ఒక సీసీటీవీ కెమెరా 100 మంది సిబ్బందితో సమానం" అని పేర్కొంటూ, గ్రామ స్థాయిలో నిఘా వ్యవస్థను బలపరిచే దిశగా సీసీటీవీ కెమెరాల ఏర్పాటు కీలకమని వివరించారు. ఈ సందర్భంగా తలమడుగు మండలంలోని కజ్జర్ల గ్రామం నందు ఏర్పాటు చేసిన 21 సీసీటీవీ కెమెరాలను ఆయన ప్రారంభించారు. మొదటగా గ్రామ ప్రజలు పెద్దలు జిల్లా ఎస్పీకి డప్పు వాయిద్యాల నడుమ ఘన స్వాగతం పలికారు. గ్రామీణ ప్రాంతాల్లో గంజాయి

- **కజ్జర్ల గ్రామంలో 21 సీసీటీవీ కెమెరాలను ప్రారంభించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**
- **శాంతిభద్రతల పరిరక్షణలో సాంకేతికతే కీలకం**
- **నిఘా నీడలో నేరాలకు చెక్...**
- **గంజాయి రహితం, మహిళల భద్రతే లక్ష్యం**
- **ఆదర్శ గ్రామాలుగా నిలవాలని పిలుపు**

వంటి మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా, చిన్నచిన్న నేరాలు, రోడ్డు ప్రమాదాలు వంటి సమస్యలను సమర్థవంతంగా నియంత్రించడానికి సీసీటీవీలు ఉపయోగపడతాయని ఎస్పీ తెలిపారు. అదేవిధంగా మహిళల భద్రత, రాత్రి వేళల్లో కదలికల పర్యవేక్షణ, అనుమానాస్పద వ్యక్తుల గుర్తింపు వంటి అంశాల్లో కూడా ఇవి కీలక పాత్ర పోషిస్తాయని చెప్పారు. సీసీటీవీ కెమెరాల వల్ల నేరాలు జరగకుండా ముందుగానే నిరోధించడమే కాకుండా, జరిగిన ఘటనలపై స్పష్టమైన ఆధారాలు లభించడం వల్ల విచారణ వేగవంతం అవుతుందని, నిందితులను త్వరగా గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవడం సులభమవుతుందని వివరించారు. ప్రతి గ్రామం గంజాయి రహితంగా ఉండటం, రోడ్డు భద్రతా నిబంధనలు కచ్చితంగా అమలు చేయడం, మహిళల రక్షణకు ప్రాధాన్యత ఇవ్వడం, సీసీటీవీ కెమెరాల ఏర్పాటు వంటి నాలుగు ముఖ్య అంశాలను పాటిస్తే ఆ గ్రామాలు ఆదర్శ గ్రామాలుగా నిలుస్తాయని ఎస్పీ స్పష్టం చేశారు. ఈ దిశగా గ్రామ ప్రజలు, యువత, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రభుత్వ యంత్రాంగం మరియు పోలీసు శాఖతో పాటు ప్రజల భాగస్వామ్యం ఉంటేనే శాంతి భద్రతలు అదుపులో ఉంటాయని, ప్రతి గ్రామంలో స్వచ్ఛందంగా సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకునే విధంగా అవగాహన పెంచుకోవాలని కోరారు. మండలంలోని ఆదర్శ యువ రైతులకు సత్కరించి బహుమతి ప్రధానం చేసి సన్మానించారు. కజ్జర్ల గ్రామ రామాలయాన్ని సందర్శించి పూజా కార్యక్రమాల నిర్వహించారు. ప్రజలందరికీ ఉగాది పండుగ సందర్భంగా తెలుగు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, రూరల్ సీఐ కె ఫణిదర్, తలమడుగు ఎస్ఐ డి రాధిక, సర్పంచ్ ఎల్మా నారాయణ రెడ్డి, ఉప సర్పంచ్ అగ్గిమల్ల గంగన్న, గ్రామ పెద్ద చితలపెల్లి దేవరెడ్డి, అగ్రికల్చర్ ఏడి నర్సయ్య, నాయకులు అగ్గిమల్ల గణేష్, వర్డ్ మెంబర్లు పాల్గొన్నారు.

# రోడ్డు విస్తరణకు మోక్షం ఎప్పుడు..?



**చెన్నూర్, మార్చి 19 (ప్రభాత సమాచారం)**
మంచిర్యాల జిల్లా చెన్నూరు పట్టణంలోని అంబేద్కర్ చౌక్ నుంచి కోటపల్లి బస్టాండ్ చెరువు కట్ట వరకు గల రోడ్డు చిన్నదిగా ఉండడంతో పట్టణ ప్రజలు ప్రతిరోజు ట్రాఫిక్ సమస్యతో ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఈ రహదారి గుండా కోటపల్లి, వేమనపల్లి మండలాలకు ఆర్టీసీ బస్సులు వెళ్తూ ఉంటాయి. ఈ రెండు మండలాలకు చెందిన ప్రజలు తమ అవసరాల నిమిత్తం ఇదే రహదారి గుండా రాకపోకలు కొనసాగిస్తుంటారు. రోడ్డు చిన్నదిగా ఉండడం మరోపక్క వాహనాల రద్దీ పెరగడంతో ప్రతిరోజు ట్రాఫిక్ సమస్యతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోడ్డు ఇరుకుగా ఉండడం రోడ్లకు ఇరువైపులా పార్కింగ్ చేయడంతో ప్రతి రోజు సమస్యను ఎదుర్కోవాల్సి వస్తుందని పట్టణ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు చిన్నదిగా ఉండడం మరో పక్క సరైన పార్కింగ్ లేకపోవడంతో వాణిజ్య దుకాణాల యజమానులు తమ దుకాణాలను కొత్త బస్టాండ్ ప్రాంతం వైపు తరలించడానికి మొగ్గు చూపుతున్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచార సమయంలో మంత్రి వివేక్ వెంకటస్వామి రోడ్డు విస్తరణ పనులు త్వరలోనే చేపట్టి ప్రజలకు సమస్య లేకుండా చేస్తానని హామీ ఇచ్చినారు. ఇప్పటివరకు అమలుకు నోచుకోలేదు. గత నాలుగు నెలల క్రితం మున్సిపల్ అధికారులు ఎంతో హడావుడి సృష్టించి దుకాణ సముదాయాల ముందు ఉన్న తాత్కాలిక షెడ్లను తొలగించి రోడ్లు కొలతలు చేసి మార్కింగ్ కూడా చేశారు. అప్పటి నుంచి ఇప్పటివరకు తిరిగి ఎటువంటి పనులు ప్రారంభించకపోవడంతో ప్రజలు ఆవేదన చెందుతున్నారు. రోడ్డు విస్తరణ పనులు తప్పనిసరి  కాని నాయకులు అధికారులు రోడ్డు విస్తరణ పనుల పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## వైద్యులు.. రైతులయ్యారు

**ముథోల్, మార్చి 19 (ప్రభాత సమాచారం)**
జిల్లాలో ప్రముఖ స్వప్న మల్టీపర్పస్ హాస్పిటల్ వైద్యులు స్వప్న శశికాంత్ గురువారం రైతులయ్యారు. ప్రతినిత్యం రోగులకు ఆరోగ్య చికిత్సలు అందించే వైద్యులు ఉగాది పండుగ రోజున పొలంలోకి రైతు వేషంలో పిల్లలతో కలిసి బోనం నెత్తిన పెట్టుకొని పూజలు చేశారు.



### ఘనంగా ఉగాది
## పర్వదిన వేడుకలు

**కుభీర్, మార్చి 19 (ప్రభాత సమాచారం)**
మండల కేంద్రంతో పాటు  అన్ని గ్రామాల్లో  గురువారం ఉగాది పర్వదిన వేడుకలను  ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఉన్న రైతులు ఉదయం సమయంలో తమ తమ వ్యవసాయ క్షేత్రంలోకి వెళ్లి నూతన పనులకు శ్రీకారం చుట్టారు. ఉగాది పర్వదిన సందర్భంగా  గ్రామాల్లో ఆలయాలు, కుల సంఘాల వద్ద , రైతులు అధిక సంఖ్యలో పాల్గొని వేద మంత్రం చరణాల మధ్య  పంచాంగ పఠనం చేశారు. ఈ సందర్భంగా రైతులు ఈ ఏడాదిలో ఏ పంటలకు అధికంగా పండుతాయోనని పంచాంగ పట్టణం  చేసుకున్నారు. అనంతరం పంట క్షేత్రాల్లో  వంటలు చేసుకొని  సహపంక్తి భోజనాలు చేశారు.



# దారిదోపిడి, హత్యాయత్నం కేసులో నిందితుడి అరెస్ట్, రిమాండ్

**లిఫ్ట్ పేరుతో బాధితున్ని కొట్టిన నిందితుడు**

**ఆదిలాబాద్, మార్చి 19 (ప్రభాత సమాచారం)**
మంగళవారం జరిగిన దాడి దోపిడీ, హత్యాయత్నం కేసును ఛేదించి, ఆదిలాబాద్ రూరల్ సీఐ కే ఫణిదర్ వివరాలను వెల్లడించారు, మంగళవారం 17వ తారీఖున రాత్రి 8:30 గంటల సమయంలో బాధితుడు జుంగారే అశోక్ (40) ం/శీ గంగన్న, లండసాంగ్వి గ్రామానికి చెందిన వ్యక్తి ఆదిలాబాద్ పట్టణం నుండి యాపలగూడ నందు గల తన అక్క భూమిక ఇంటికి వెళ్లే క్రమంలో వినాయక్ చౌక్ నందు గల పెట్రోల్ బంక్ వద్ద వాహనాల కోసం వేచి చూడగా, నిందితుడు దండుగుల వెంకటేష్ తనకు లిఫ్ట్ ఇస్తానని నమ్మబలికి, అమాయకుడైన అతనిని ఎలాగైనా మోసం చేసి డబ్బు దోచేయాలని దురుద్దేశంతో, అతనిని ఎక్కించుకొని బంగారిగూడ అనుకుంటా గ్రామాలకు మధ్యలో ఉన్న బ్రిడ్జి వద్ద కాలకృత్యాలకు వెళ్తానని చెప్పి అతనిని ఒక పెద్ద బండరాయితో తలపై గాయపరిచి, నిందితుడు ముందుగానే అనుకున్నట్టుగా తన వద్ద ఉన్న కత్తితో మెడపై, చేతిపై గాయాలకు పాల్పడినాడు.  ఈ క్రమంలో నిందితుడు, బాధితుడు వద్ద నుండి 1300 రూపాయల నగదు అతని వద్ద గల జియో కీప్యాడ్ మొబైల్ ఫోన్ను దోపిడీ చేసి వెళ్లిపోయాడు. బాధితుడు తేరుకొని యాపాలగూడ నందు గల తన అక్క



దగ్గరకు చేరుకున్నారు. వెంటనే తన అక్క సహాయంతో రిమ్స్ ఆసుపత్రి నందు చేరుకొని, జిల్లా పోలీసు యంత్రాంగానికి సమాచారం అందించగా, రూరల్ పోలీస్ స్టేషన్ నందు నిందితునిపై దారి దోపిడీ మరియు హత్యాయత్నం సెక్షన్ల కింద కేసు నమోదు చేసి, రూరల్ సీఐ కె ఫనిధర్ దర్యాప్తు ప్రారంభించారు.  దర్యాప్తులో భాగంగా నిందితుడిని పట్టుకోవాలని సిసిటీవీ కెమెరాలను అన్వేషించగా అతనిని గుర్తించడం జరిగిందని, ఈరోజు అనుకుంటా గ్రామ శివారులో వాహన తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో పోలీసులను చూసి పారిపోతున్న క్రమంలో నిందితుడు పట్టుబడ్డాడని తెలిపారు.  నిందితుడి వద్ద నుండి దోపిడీకి యత్నించిన ఫ్యాషన్ ప్లస్ వాహనాన్ని, నిందితుడు వాడిన మొబైల్ ఫోన్ ను,నేరానికి వినియోగించిన కత్తి, బాధితుడి వద్ద నుండి దోచుకున్న డబ్బులలో మిగిలిన వెయ్యి రూపాయల నగదును, బాధితుని కీప్యాడ్ మొబైల్ ఫోన్ను, బాధితునిపై గాయం చేసినప్పుడు రక్తస్రావమైన దుస్తులను స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు.  నేరం చేసిన ఎంతటి వారైనా తప్పించుకోలేనని పోలీసులు పట్టుకుంటారు అనే విషయాన్ని గుర్తించి నేరాలను చేయడం మానేయాలని తెలిపారు. ప్రజలు ఎలాంటి అత్యవసర సమయంలోనైనా డయల్ 100 ద్వారా జిల్లా పోలీసు యంత్రాంగాన్ని సంప్రదించవచ్చని, జిల్లా పోలీసు యంత్రాంగం అప్రమత్తతో ఉంటూ ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సహాయ సహకారాలు అందిస్తుందని హామీ ఇచ్చారు.  ఈ కేసును చేదించడంలో సీసీటీవీ కెమెరాల పాత్ర కీలకంగా వ్యవహరించిందని, ప్రజలు ప్రతి ఒక్కరూ పెద్ద ఎత్తున సిసిటీవీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవడానికి ముందుకు రావాలని తమ ఇళ్ళనందు, వ్యాపార సముదాయాల నందు, తమ వీధులలో సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఎస్సై వి విష్ణువర్ధన్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కోటి ఆశలతో కొత్త సంవత్సరానికి స్వాగతం








## వైభవంగా ఉగాది వేడుకలు
## పంచాంగ శ్రవణంలో పండితులు

**ఆసిఫాబాద్, మార్చి 19 (ప్రభాత సమాచారం)**

జిల్లా వ్యాప్తంగా ఉగాది పర్వదినాన్ని గురువారం వైభవంగా జరుపుకున్నారు. జిల్లాలోని దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. ఉగాది పర్వదినం సందర్భంగా ప్రజలు పెద్ద సంఖ్యలో దైవదర్శనాలు చేసుకున్నారు, మామిడి తోరణాలు, పూల అలంకరణలతో ఇళ్లను శోభాయమానంగా కళకళలాడాయి. షడ్రుచుల పచ్చడి, ఘుమఘుమలాడే పిండి వంటలతో కుటుంబ సభ్యులందరూ ఉగాది పండుగను సంబరంగా జరుపుకున్నారు. జిల్లాలోని ఆయా పార్టీల నేతలు, ప్రజా ప్రతినిధులు ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. బంధువులు, స్నేహితులు ఒకరినొకరు శుభాకాంక్షలు తెలుపుకొని పచ్చడని అందించుకున్నారు. సాయంత్రం ఆలయాల్లో పండితులు పంచాంగ శ్రవణం వినిపించారు.: జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే కోవ లక్ష్మి నివాసంలో ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించి ఉగాది పచ్చడి పంపిణీ చేశారు. అలాగే జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణ ఆధ్వర్యంలో వేడుకలను జరుపుకున్నారు. బీసీ సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని అంబేద్కర్ చౌక్‌లో ఏర్పాటు చేసి ఉగాది పచ్చడి పంపిణీ కార్యక్రమానికి పట్టణ సీఐ బాలాజీ వరప్రసాద్ హాజరై పంపిణీ చేశారు. జిల్లా పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఉగాది పచ్చడి పంపిణీ చేశారు. కేస్లాపూర్ హనుమాన్ ఆలయంలో పంచాంగ శ్రవణం నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే తనయుడు సాయినాథ్, మున్సిపల్ చైర్మన్ ఆకాష్, వైస్ చైర్మన్ అహ్మద్, కౌన్సిలర్లు వెంకన్న, అబ్దుల్లా, భారతి, స్వప్నరాణి, కార్తీక్, వినోద్, మార్కెట్ కమిటీ చైర్మన్ మంగ తదితరులు పాల్గొన్నారు. చింతలమానేపల్లి మండలంలోని వివిధ గ్రామాల్లో ఆలయాల్లో ఉగాది పర్వదినం సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా షడ్రుచులతో కూడిన ఉగాది పచ్చడిని సేవించారు. ఆర్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో ఉగాది పచ్చడిని పంపిణీ చేశారు. కెరమెరి మండల కేంద్రంలోని శివాలయంలో వేధపండితుడు బాబురావు కులకర్ణి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, పంచాంగ శ్రవణం నిర్వహించారు. గ్రామాల్లోని రైతులు తమ పంట చేనులో ప్రత్యేక పూజలు నిర్వహించి వ్యవసాయ పనులకు శ్రీకారం చుట్టారు. కార్యక్రమంలో రామకృష్ణ, గణేష్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు. పెంచికలపేట మండల కేంద్రంలోని రామాలయం, శివాలయం, హనుమాన్ ఆలయాలతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో ఆలయాల్లో ఉగాది పర్వదినం సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎల్కపల్లి రామాలయంలో సాయంత్రం పంచాంగ శ్రవణం నిర్వహించారు. వాంకిడి మండలంలో ప్రజలు ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా ఆలయాల్లో, ఇళ్ళల్లో ఉగాది పచ్చళ్లు చేసి ఈ ఏడాదంత మంచి జరగాలను కోరుకుంటూ ప్రత్యేక పూజలు నిర్వహించారు.. మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జమాల్‌పూరి సుధాకర్ ఆధ్వర్యంలో ఉగాది పచ్చడి పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ చునార్‌కార్ సతీష్, స్థానిక నాయకులు జైరాం, విలాస్, శివాజీ, పెంటు పాల్గొన్నారు. బెజ్జూరు మండల కేంద్రంలోని రంగనాయక శివాలయం హనుమాన్ వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయాల్లో, గ్రామాల్లో వివిధ ఆలయాల్లో ఉగాది పర్వదినం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. రంగనాయక ఆలయంలో ఆర్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో ఉగాది పచ్చడిని పంపిణీ చేశారు. ఎల్కపల్లి అభయాంజనేయ స్వామి ఆలయంలో హనుమాన్ భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి ఉగాది పచ్చడిని అందజేశారు. సాయంత్రం పంచాంగ శ్రవణం నిర్వహించారు. దహెగాం మండలంలో ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని రైతులు గురువారం నుంచి వ్యవసాయ పనులకు శ్రీకారం చుట్టారు. ఎద్దులను అలంకరించుకొని అరకతో, గొడ్డలితో భూమాతకు ప్రత్యేక పూజలు చేసి పనులు ప్రారంభించారు. సాయంత్రం శివకేశవ ఆలయంలో పంచాంగ శ్రవణం నిర్వహించారు. సిర్పూర్(టి) మండల కేంద్రంలో శ్రీరామ చంద్రచార్య నరేంద్ర మహ రాజ్ శోభా యాత్రను నిర్వహించారు. బాలాజీ వేంకటేశ్వర ఆలయంలో పంచాంగ శ్రవణం నిర్వహించారు. కార్యక్రమంలో శ్రీమాచంద్ర ట్రస్ట్ జిల్లా అధ్యక్షుడు రాంచందర్, కార్యదర్శి కాళీదాస్ జిల్లాలోని పలు మండలాలు, మహారాష్ట్రకు చెందిన భక్తులు పాల్గొన్నారు. సీఐ సంతోష్‌కుమార్, ఎస్సై సురేష్ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు. జైనూర్, మండలంలోని పచ్చని మామిడి ఆకులతో ఇళ్లను అలంకరించి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ ప్రాంతంలో ఉగది పండుగను మరి కొందరు గుడి పాడవా అని కూడా పిలుస్తుండడం అనవాయితీగా వస్తోంది. ఉదయం ఆలయా లకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇళ్లలో ఉగాది పచ్చడిని పంచారు. సిర్పూర్(యు), మండలంలో ఉగాది సందర్భంగా ఆలయల్లో ఉదయం నుంచే ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. మండల కేంద్రంలోని మహదేవ్ ఆలయంతోపాటు హన్మన్, సాయిబాబా ఆలయల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆదివాసీ గ్రామాల్లో తమ సంప్రదాయం ప్రకారం ఉగాది పండుగను ఘనంగా నిర్వహించారు. ఉగాది సందర్భంగా పలువురు రైతులు వ్యవసాయ పనులను శ్రీకారం చుట్టారు.

# ముస్లిం సోదరులకు పవిత్ర మాసం 'రంజాన్'



## రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద

**జైపూర్, మార్చి 19 (ప్రభాత సమాచారం)**

ముస్లిం సోదరులకు పవిత్ర మాసమైన రంజాన్ పండుగను పురస్కరించుకొని ప్రభుత్వం ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందుతో పాటు తోఫా అందిస్తుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. గురువారం జిల్లాలోని జైపూర్ మండలం ఇందారం గ్రామంలోని మసీదులో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు, తోఫా పంపిణీ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మండల పంచాయతీ అధికారి శ్రీపతి బాబు రావు లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాటాడుతూ రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ప్రభుత్వం ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందుతో పాటు తోఫా అందిస్తుందని తెలిపారు. జైపూర్ మండలానికి 350 మంజూరు చేయగా ఇందారం గ్రామానికి 250 కేటాయించడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేసే దిశగా ప్రజా ప్రతినిధులు, అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలలో పారిశుధ్యం, త్రాగునీరు, ప్రభుత్వ కార్యాలయాలలో పెండింగ్ ఫైళ్ళ క్లియరెన్స్, ఇతర కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, ఇందులో భాగంగా ప్రజాప్రతినిధులకు కార్యక్రమం అమలుపై శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే విధంగా రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లు ఏర్పాటు చేసి పలు రకాల వృత్తి విద్యలో శిక్షణ అందించి ఉద్యోగ, వ్యాపార అవకాశాలు కల్పించేందుకు కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం ఈద్ కా తోఫా కార్యక్రమంలో భాగంగా ముస్లిం సోదరులకు కానుకలు అందజేసి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. మసీదు సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన వాటర్ షెడ్ ను ప్రారంభించారు. అనంతరం క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలోని ఎజోన్‌లో గల బిలాల్ మసీదులో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమానికి హాజరయ్యారు. కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, ముస్లిం మత పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.



## 'రంజాన్ తోఫా' కిట్ల పంపిణీ

**ముథోల్, మార్చి 19 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ జిల్లా తానూర్ మండలంలోని కోలూర్ గ్రామ జామ మసీదులో గురువారం 'రంజాన్ తోఫా' కిట్లను పంపిణీ చేశారు. ప్రభుత్వం మంజూరు చేసిన ఈ కిట్లను మసీద్ సదర్ షేక్ అహ్మెద్ చేతుల మీదుగా అందజేశారు. పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ప్రభుత్వం అందిస్తున్న సాయం పట్ల ముస్లింలు హర్షం వ్యక్తం చేశారు. ఈ పంపిణీ కార్యక్రమంలో మసీద్ కమిటీ సభ్యులు మరియు ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## ఆదిలాబాద్ డీసీసీ కమిటీ ఎన్నిక

**ఆదిలాబాద్, మార్చి 19 (ప్రభాత సమాచారం)**

ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ నూతన అధ్యక్షుడిగా నరేష్ జాదవ్ నియమితులయ్యారు. ఆయన ఆరుగురు వైస్ ప్రెసిడెంట్లు, 20 మంది జనరల్ సెక్రటరీలు, 31 మంది సెక్రటరీలను, కోశాధికారిగా హిం అభిషేక్ రెడ్డితో పాటు ముగ్గురు స్పోక్ పర్సన్లను నియమించారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఈ జాబితాను ఆమోదించారని, నూతన కార్యవర్గం పార్టీని బలోపేతం చేయడానికి కృషి చేయాలని నరేష్ జాదవ్ పిలుపునిచ్చారు.



# ఆదివాసీగూడలో సాంప్రదాయంగా ఉగాది



**ఉట్నూర్, మార్చి 19 (ప్రభాత సమాచారం)**

ఆదివాసి గిరిజనులు వారి సంస్కృతి సాంప్రదాయాలకు అనుగుణంగా పండుగలు జరుపుకుంటారు. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని ఆదివాసులు తమ సాంప్ర దాయ రీతిలో ఉదయం ఇంటింటి నుంచి నవధాన్యాలను సేకరించి, గ్రామ పటేల్ ఇంటి వద్ద గుడాలను సిద్ధం చేశారు. ప్రతి ఇంటి నుండి వ్యవసాయ పనులకు అరకలు పట్టుకొని పొలాలకు వెళ్లి పూజలతో వ్యవసాయ పనులకు శ్రీకారం చుట్టారు. వ్యవసా య భూమిలో భూదేవికి నైవేద్యంగా జొన్న గటక, జొన్న రొట్టె తో పాటు ఇంటి వద్ద సిద్ధం చేసిన కారంను నైవేద్యంగా సమర్పించారు. అనంతరం వ్యవసాయ పనులను ప్రారంభించారు. వ్యవసాయ చేనులో నుం డి తిరిగి వచ్చిన ఆదివాసులు గ్రామ పటేల్ ఇంటి వద్ద సాంప్రదాయంగా సిద్ధం చేసిన నవధాన్యల గూడాలను (గుగ్గిళ్ళు) దేవతలకు నైవేద్యంగా సమర్పించి, ఎడ్ల కు తినిపించారు. సహా పంక్తిగా గుడాలను ఆరగించారు. ఉట్నూర్ మండలంలోని కల్లూరు గూడలో నిర్వహించిన వేడుకల్లో ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పాల్గొని ఆదివాసులతో కలిసి గుడాలను స్వీకరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆదివాసి గిరిజనులు తమ సంస్కృతి సాంప్రదాయాల ప్రకారంగా ఉగాది పండుగను జరుపుకోవడం తరతరాలుగా వస్తున్న ఆచారం అని అన్నా రు. ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా ఉగాది పండుగను ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఆదివాసి గిరిజనులు సాంప్రదాయానికి లోటు రాకుండా పండగ జరుపుకోవడం హర్షనీయమని అన్నారు.



# వేతనాలు మార్కెటింగ్ శాఖ తాత్కాలిక సిబ్బంది అవస్థలు

## నాలుగు నెలల వేతనాలు పెండింగ్ కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు

**ఆదిలాబాద్, మార్చి 19 (ప్రభాత సమాచారం)** వానకాలంలో రైతులు పండించిన పత్తి పంటను మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో యార్డుల్లో కొనుగోలు చేస్తారు. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో ఏ, బీ మార్కెట్ యార్డులు ఉన్నాయి. పత్తిని కేంద్ర ప్రభుత్వ రంగం సంస్థ కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(సీసీఐ)తోపాటు ప్రైవేటు వ్యాపారులు కొనుగోలు చేస్తారు. కొనుగోలు చేసిన పంటకు సంబంధించిన కమిషన్‌ను సీసీఐ, వ్యాపారులు మార్కెటింగ్ శాఖకు చెల్లించాలి. కొనుగోళ్ల సమయంలో తేమ శాతం కొలవడానికి, ఆన్‌లైన్‌లో రైతుల పంట వివరాలు నమోదు చేయడానికి మార్కెటింగ్ శాఖ అధికారులు యేటా తాత్కాలిక సిబ్బందిని నియమిస్తారు. కొనుగోళ్లు జరిగే కాలానికి రోజు వారిగా మార్కెటింగ్ శాఖ అధికారులు వేతనాలు ఇస్తారు. గతేడాది వానకాలంలో రైతులు సాగు చేసిన పత్తి కొనుగోళ్ల అక్టోబరు 24న ప్రారంభమై ఈ ఏడాది ఫిబ్రవరి వరకు కొనసాగాయి. ఆదిలాబాద్ మార్కెట్ యార్డులో తేమ కొలిచే సిబ్బంది తొమ్మిది మంది, ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు చేయడానికి డాటా ఆపరేటర్లు 10 మందిని మార్కెటింగ్ శాఖ అధికారులు నియమించారు. తేమ కొలిచే వారికి రోజు రూ.569, డాటా ఆపరేటర్లకు రూ.926 చెల్లిస్తారు. సెలవు రోజులు, మార్కెటింగ్ బంద్ ఉన్నప్పుడు వీరికి వేతనం ఉండదు. ఆదిలాబాద్ జిల్లాలో పత్తి కొనుగోళ్లు ఫిబ్రవరి 27తో ముగియగా వీరికి మాత్రం నాలుగు నెలల వేతనాలు రాలేదు. తమకు రావాల్సిన జీతం కోసం తేమ సిబ్బంది, డాటా ఆపరేటర్లు రోజు అధికారుల చుట్టూ తిరుగుతున్నా స్పందించడం లేదు. పనిచేసిన పైసలు రాకపోవడంతో ఉపాధి కోసం చేసిన అప్పులు తీర్చలేక పోతున్నామని వాపోతున్నారు. అధికారులు స్పందించి తమ వేతనాలు వచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# కుభీర్‌లో అలరించిన కుస్తీ పోటీలు



**కుభీర్, మార్చి 19 (ప్రభాత సమాచారం)** మండల కేంద్రమైన కుభీర్ విఠలేశ్వర ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని గురువారం కుస్తీ పోటీలను ప్రారంభించడం జరిగింది. ముందుగా ఆలయ కమిటీ సభ్యులు గ్రామ సర్పంచ్ తో కలిసి విఠలేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి పోటీలను ప్రారంభించారు. ఈ పోటీలలో పాల్గొనే మల్ల యోధులు మహారాష్ట్ర లోని నాందేడ్ హిమాయత్ నగర్, బోకర్, మోత్కట్ తో పాటు అదిలాబాద్ ఉమ్మడి జిల్లాలోని తానూర్,ముధోల్, బైంసా గ్రామాల మల్లయోధులు అధిక సంఖ్యలో పోటిల్లో పాల్గొని ఈ పోటీల్లో గెలుపొందిన మల్ల యోధులకు మొదటి బహుమతి 6వేలు రెండో బహుమతి 3వేలు నగదును అందజేశారు. ఈ పోటీలను తిలకించేందుకు మండలంలో ఉన్న చుట్టుపక్క గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కేరింతలు కొట్టారు. ఈ పోటీల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కుభీర్ ఎస్ఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు చేపట్టారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కందురు సాయినాథ్ ఆలయ కమిటీ అధ్యక్షులు పెంటజీ విజయ్ కుమార్, ఏశాల దత్తత్రి, సూది రాజన్న గంగాధర్, గంగశేఖర్ నాగలింగం ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు వివిధ గ్రామాల నుంచి వచ్చిన మల్లాయోధులు తదితరులు పాల్గొన్నారు.



## నిందితుడిని కఠినంగా శిక్షించాలి

**కాగజ్‌నగర్, మార్చి 19 (ప్రభాత సమాచారం)** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా పెంచికలపేట మండలం కొండపల్లి గ్రామంలో మూడ్రోజుల క్రితం ఎనిమిది నెలల గర్భిణి ఆదివాసి సమ్మక్క (25) హత్య ఘటనపై ఐద్వా మహిళా సంఘం తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా సభ్యులు డీఎస్పీని కలిసి వినతిపత్రం అందజేశారు. సమ్మక్కను హత్య చేసిన నిందితుడు కేర్కర్ చలపతిని వెంటనే అరెస్ట్ చేసి, హత్యకు కారణమైన వారందరిపై కఠిన చర్యలు తీసుకో వాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం నుంచి పూర్తి సహాయం అందించడంతో పాటు జిల్లా అధికారులు గ్రామాన్ని సందర్శించాలని కోరారు. అలాగే ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా అవగాహన సదస్సులు నిర్వహించాలని సూచించారు. సమ్మక్క కుటుంబానికి న్యా యం జరిగే వరకు ఐద్వా మహిళా సంఘం అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా నాయకులు మాచర్ల వినోద్, దుర్గం అనిత, షాహిన్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకుడు ముంజం ఆనంద్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌కు కొత్త ఊపు... 54 మంది సభ్యులతో బలమైన జిల్లా కమిటీ



**ఆసిఫాబాద్, మార్చి 19 (ప్రభాత సమాచారం)** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆమోదంతోకు భీం ఆసిఫాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీకి కొత్త దిశ, కొత్త శక్తిని అందించేలా 54 మంది సభ్యులతో జిల్లా కమిటీని ప్రకటించారు. ఉపాధ్యక్షులు, జనరల్ సెక్రటరీలు, కోశాధికారి, ప్రతినిధులు, కార్యదర్శులు, ఎగ్జిక్యూటివ్ సభ్యులతో కమిటీని ఏర్పాటు చేసినట్లు డీసీసీ అధ్యక్షురాలు సుగుణక్క తెలిపారు. జిల్లాలో పార్టీని గ్రామ స్థాయి వరకు బలోపేతం చేసి, ప్రజల సమస్యలపై గట్టిగా పోరాటం చేయడమే లక్ష్యంగా కమిటీని రూపొందించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పట్ల నిబద్ధతతో పనిచేసే నాయకులకు ప్రాధాన్యత ఇస్తూ కమిటీని రూపొందించామని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారమే ప్రధాన అజెండా అని, జిల్లా వ్యాప్తంగా పార్టీని మరింత బలంగా నిలబెట్టే దిశగా ప్రతి నాయకుడు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కొత్త కమిటీతో జిల్లాలో కాంగ్రెస్ కార్యకలాపాలు మరింత వేగం అందుకుంటాయని ఆశాభావం వ్యక్తం చేశారు. కమిటీ కూర్పుకు సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌కు ఈ సందర్భంగా సుగుణ కృతజ్ఞతలు తెలిపారు.

## డీసీసీ ప్రధాన కార్యదర్శిగా గాజుల రవికుమార్

**నిర్మల్, మార్చి 19 (ప్రభాత సమాచారం)** కాంగ్రెస్ పార్టీ నిర్మల్ జిల్లా పూర్తిస్థాయి కమిటీని పీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ గురువారం ప్రకటించారు. 65 మందితో కూడిన ఈ జంబో కమిటీలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలకు సముచిత స్థానం కల్పించారు. పట్టణానికి చెందిన సీనియర్ నాయకులు గాజుల రవి కుమార్ డీసీసీ ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. తనపై నమ్మకం ఉంచిన డీసీసీ అధ్యక్షులు, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, నిర్మల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి శ్రీహరి రావుకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.



# రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీలకు క్రీడాకారుల ఎంపిక




**కాగజ్‌నగర్, మార్చి 19 (ప్రభాత సమాచారం)** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ పట్టణంలోని సిర్పుల్క్ ఎఫ్ కాలనీలో గురువారం జూనియర్ యువకుల బాలు రు, బాలికల కోసం జిల్లా స్థాయి బాక్సింగ్ ఎంపిక పోటీలను నిర్వహించారు. ఈ ఎంపికల్లో ప్రతిభ కనబర్చిన క్రీడాకారులను రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేశారు. ఎంపికైన క్రీడాకారుల వివరాలు ఇలా ఉన్నాయి. యూ-17 బాలురు విభాగశీలో ఏ ప్రేమ్, 44-46 కిలోలు వి యశ్వంత్, ఆర్ దీక్షిత్ , ఖ-17 బాలిక ల విభాగంలో టి సంజన, ఖ-19 బాలురు విభాగంలో సాయి కృష్ణ, టి దిలీప్‌లు ఎంపికైన క్రీడాకారులు ఎంపికయ్యారు. మార్చి 22 నుంచి 24 వరకు హైదరాబాద్‌లోని షేక్‌పేట్లఓ జరగనున్న తెలంగాణ రాష్ట్ర స్థాయి బాక్సింగ్ ఛాంపియన్షిప్లో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు జిల్లా బాక్సింగ్ అస్సోసియేషన్ చైర్మన్ శివ నాయర్, అధ్యక్షులు వేమూర్ల మధు, సెక్రటరీ మధురై శేఖర్, వైస్ ప్రెసిడెంట్ కే. జయేందర్, జోమ్ నిర్వాహకులు పంజాల కార్తిక్, సీనియర్ కోచ్ బాక్సర్, సాయి గౌడ్, సీనియర్ బాకర్లు శివ వంశీ ఎంపికైన క్రీడాకారులకు అభినందనలు తెలుపుతూ, రాష్ట్ర స్థాయిలో మంచి ప్రతిభ కనబర్చాలని ఆకాంక్షించారు.

# మున్నూరు కాపులు అన్ని రంగాల్లో ఎదగాలి

**నిర్మల్, మార్చి 19 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ ప్రాంతంలో మున్నూరు కాపు అన్ని రంగాల్లో ఎదిగి సమాజాభివృద్ధికి పాటుపడాలని మున్నూరు కాపు మిత్రమండలి అధ్యక్షులు అప్పల మహేష్, మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పల గణేష్ చక్రవర్తి అన్నారు. మున్నూరుకాపు మిత్రమండలి 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న వేడుకలు నిర్వహించారు. మున్నూరు కాపు మిత్రమండలి ఆధ్వర్యంలో చేపడుతున్న సామాజిక కార్యక్రమాలను వివరించారు అనంతరం గుడిరాజేశ్వర్ శర్మచే పంచాంగ శ్రవనం జరిపి నూతనంగా ఎన్నుకోబడ్డ మున్సిపల్ ఛైర్పర్సన్ అప్పాల కావ్యను, వైస్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తిని వివిధ వార్డులలో ఎన్నుకోబడ్డ మున్నూరుకాపు కౌన్సిల ర్లను మరియు వివిధ గ్రామాల సర్పంచులను ఘనంగా సన్మానించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మిత్రమండలి అధ్యక్షులు అప్పల మహేష్, ప్రధాన కార్యదర్శి గంగ్రత్ రమేష్, కార్యవర్గ సభ్యులు మరియు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





## ఉగాది పండుగ శుభాకాంక్షలు

**ఆదిలాబాద్, మార్చి 19 (ప్రభాత సమాచారం)**

ఉగాది పండుగను పురసరించుకొని మాజీ మంత్రి జోగు రామన్న శాంతినగర్‌లోని సాయిబాబా మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదిలాబాద్ జిల్లా ప్రజలకు పరాభవ నామ ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నివాసంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు తరలివచ్చి మాజీ మంత్రి జోగు రామన్నను కలుస్తూ ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జోగు రామన్న మాట్లాడుతూ జిల్లా ప్రజలకు పరాభవ నామ ఉగాది శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రతి ఒకరు అష్టటైశ్వర్యాలు, సుఖసంతోషాలతో ఉండాలని ఆయన కోరారు.

## ఉగాది వేడుకల్లో జబర్దస్త్ కళాకారులు

### ఆటపాటలతో సందడి



**నిర్మల్, మార్చి 19 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ జిల్లా కేంద్రంలో ఉగాది ఉత్సవం ఆధ్వర్యంలో గురువారం పరాభవ నామ ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ఆర్కే ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన ఈ వేడుకలను జబర్దస్త్ కళాకారులు వినోద్ జబర్దస్త్ సుధాకర్ ప్రవీణ్, కెవ్వు కార్తీక్ పాల్గొని ఉగాది సంబరాల యొక్క ప్రాధాన్యతను తెలిపారు. విద్యార్థులతో ఆడి పాడి సందడి చేశారు. పరాభవ సంవత్సరంలో ప్రజలు విజయం సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థుల ను అభినందించారు. నరసింహ మూర్తి పంచాంగ శ్రవణం చదివి వినిపించారు. గౌరవ అధ్యక్షులు చిన్నయ్య, అధ్యక్షులు పొన్నం నారాయణ గౌడ్ కృష్ణంరాజు, కిరణ్ కుమార్ డాక్టర్ అవినాష్ చంద్రిక ఆమడ శ్రీధర్ తదితరులు ఉన్నారు.

## నిర్మల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ ఏర్పాటు

**నిర్మల్, మార్చి 19 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పూర్తిస్థాయి కమిటీని గురువారం అధికారిక ంగా పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ కుమార్‌గౌడ్ ప్రకటించినట్టు జిల్లా అధ్యక్షులు ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు తెలిపారు. జిల్లా అధ్యక్షుడిగా ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ మూడు నెలల క్రితమే నియమించగా జిల్లాస్థాయి పూర్తి కమిటీని ప్రకటించలేదు. అయితే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని జిల్లా స్థాయి పూర్తి కమిటీని ప్రకటించడం పట్ల కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కమిటీలు ఉపాధ్యక్షులుగా ఆరుగురికి, ప్రధాన కార్యదర్శులుగా ఎనిమిది మందికి, అధికార ప్రతినిధులుగా నలుగురికి, కార్యదర్శులుగా ఐదుగురికి, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా 23 మందికి అవకాశం కల్పించారు, నిర్మల్ ముథోల్ ఖానాపూర్ నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల నేతలను సమన్వయం చేసుకొని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ మహిళా వర్గాలకు ఈ జిల్లా కమిటీలో స్థానం కల్పించినట్టు తెలిపారు. ఈ కమిటీ కాంగ్రెస్ కార్యక్రమా లను ప్రజల్లోకి తీసుకెళుందని పేర్కొన్నారు. త్వరలో జిల్లా కేంద్రంలో కమిటీ బాధ్యతలను చేపట్టనున్నట్టు ఆయన వివరించారు.

# సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు

**ఆసిఫాబాద్, మార్చి 19 (ప్రభాత సమాచారం)**



సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు మున్సిపల్ చైర్మన్ ఆకాష్ తెలిపారు. పట్టణంలోని 16వ వార్డులో గత కొన్ని రోజులుగా వాటర్ మోటర్ పనిచేయకపోవడంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని తెలుసుకున్న కౌన్సిలర్ దూడల లక్ష్మి మున్సిపల్ చైర్మన్ , వైస్ చైర్మన్ ల దృష్టికి తీసుకు వెళ్లడంతో అధికారుల సహకారంతో నూతన వాటర్ మోటార్ ఏర్పాటు చేశారు. గురువారం మున్సిపల్ చైర్మన్ ఆకాష్, వైస్ చైర్మన్ ఎండీ అహ్మద్, కౌన్సిలర్ దూడల లక్ష్మితో కలిసి వార్డులో నూతన వాటర్ మోటార్ బిగించి నీటి సరఫరాను పునరుద్ధరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ఆకాష్, వైస్ చైర్మన్ ఎండీ అహ్మ ద్ మాట్లాడుతూ పట్టణంలో ఎక్కడా నీటి ఎద్దడి లేకుండా చూడటమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రజలకు తాగునీటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు దూడల అశోక్, ఇప్ప నాగరాజు, మున్సిపల్ సిబ్బంది, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# మూతపడ్డ దాల్ మిల్..!



**ఆసిఫాబాద్, మార్చి 19 (ప్రభాత సమాచారం)**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని ఏజెన్సీ గ్రామాల ఆదివాసీ గిరిజన రైతులు పండిస్తున్న కంది జొన్న పంటలకు గిట్టుబాటు ధర కల్పించి.! వారికి ఆర్థిక చేయూత అందించాలనే లక్ష్యంతో వనబంధు కళ్యాణ్ యోజన్ పథకం ద్వారా 2017 లో ఐటీడీఏ ఆధ్వర్యంలో మొదటిసారిగా జిల్లాలోని వాంకిడి తిర్యాణి మండలాల్లో దాల్ మిల్ కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు. దాల్ మిల్ కేంద్రాల నిర్వహణ ద్వారా గిరిజన సాగు చేసిన కంది జొన్న పంటలకు గిట్టుబాటు ధర లభించడంతో పాటు మహిళ ఉత్పత్తిదారు సంఘాలకు రూపేణా లాభాలు పొందుతారు. కొన్నేళ్ల పాటు లాభాల బాటలో కొనసాగిన దాల్ మిల్ అధికారుల పర్యవేక్షణ. నిర్వహణను గాలికి వదిలేయడంతో విల్లు మూతపడ్డాయి. దీంతో మహిళ సంఘాల సభ్యులకు ఉపాధి కరువైంది.

**సంఘాల బలోపేతం కోసం..**

జిల్లాలోని గిరిజన మహిళ సంఘాలను బలోపేతం చేయాలనే లక్ష్యంతో అప్పటి ఐటీడీఏ పీవో ఆర్వీ కర్ణన్ ఈ దాల్ మిల్ కేంద్రాలను ఏర్పాటు చేయించారు. 2017లో వాంకిడితో పాటు తిర్యాణి మండలాల్లో రూ. 7.80 లక్షల వెచ్చించి మినీ దాల్ మిల్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. వాంకిడి దాల్ మిల్ లో జొన్న పిండి. రవ్వ తయారు చేసేందుకు రూ.4 లక్షలతో అదనంగా వెచ్చించి యంత్రాలను కొనుగోలు చేశారు. కెరమెరి మండలంలో దాల్ మిల్ కేంద్రం ఏర్పాటు చేసిన.. పప్పు ఉత్పత్తి చేయకుండా..! ఉత్పత్తిదారు సంఘం ఆధ్వర్యంలో కందుల కొనుగోలు చేసి..! వాంకిడి దాల్ మిల్ కు పంపించగా పప్పు ఉత్పత్తి చేసి ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలలతో పాటు బయట మార్కెట్లో విక్రయించి..! కొన్నేళ్ల పాటు లాభాల బాటలో కొనసాగింది. కానీ క్రమేణా ఉన్నతాధికారుల పర్యవేక్షణ కరువై కిందిస్థాయి అధికారులు పట్టించుకోకపోవడంతో దాల్ మిల్ నష్టాల్లో కూరుకుపోయింది. గత మూడేళ్లుగా దాల్ మిల్ మూతపడ్డాయి. దీంతో కందుల కొనుగోలు సైతం నిలిచిపోయింది. లక్షలు వెచ్చించి కొనుగోలు చేసిన యంత్రాలు నిరుపయోగంగా మారాయి. దాల్ మిల్‌ను పునః ప్రారంభించి ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరుతున్నారు.



## అమ్మవారి మకర తోరణానికి రూ.21 లక్షలు విరాళం

**నిర్మల్, మార్చి 19 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలంలోని అడెల్లి పోచమ్మ ఆలయానికి పదవి కవిత వేణు చంద్ర గౌడ్ దంపతులు 21 లక్షల విరాళాన్ని గురువారం అందించారు. అమ్మవారి ఆలయం ప్రారంభించిన నేపథ్యంలో మకర తోరణం ఏర్పాటుకు దంపతులు స్వచ్ఛందంగా 21 లక్షలు ప్రకటించి అధికారులకు వీరరాళ పత్రాన్ని అందజేశారు. దాతలకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, వ్యాపారవేత్త మురళీధర్ గౌడ్, నాయకులు సురేందర్‌రెడ్డి ఆల కమిటీ చైర్మ న్ బోజగౌడ్ మాజీ జెడ్పిటిసి పత్తిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు భూమి పూజ



**గుడిహత్నూర్, మార్చి 19 (ప్రభాత సమాచారం)**

గుడిహత్నూర్ మండలంలోని టాకిగూడలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో చేపట్టే పలు అభివృద్ధి పనులకు బీజేపీ జిల్లా అధ్యక్షుడు పతంగే బ్రహ్మానంద్ భూమి పూజ చేశారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతోనే పల్లెలు పచ్చగా మారుతున్నాయని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తప్పుడు హామీలతో అధికారంలోకి వచ్చిందని, రెండేళ్ల రేవంత్ రెడ్డి పాలనలో రాష్ట్రం అభివృద్ధికి నోచుకోలేదని విమర్శించారు. కార్యక్రమంలో సర్పంచ్ భీమరావు, నాయకులు ఉత్తమ్, సురేష్ పాల్గొన్నారు.

## పంచ కట్టి.. బ్యాటు చేత పట్టి

**నిర్మల్, మార్చి 19 (ప్రభాత సమాచారం)**

వాళ్లంతా వ్యవసాయ రైతులు. పొద్దున లేచి ఉగాదినాడు పంట చేల్లో వెళ్లి పూజలు నిర్వహించి వ్యవసాయ పనులకు శ్రీకారం చుట్టారు. పండుగ రోజు ఆటపాటలతో సందడి చేశారు. సారంగాపూర్ మండలంలోని కౌట్లకె గ్రామంలో రైతులు పంచ కట్టి చేతిలో బ్యాడ్మింటన్ దాటు పట్టుకుని బ్యాడ్మింటన్ క్రీడలు ఆడుతూ సందడి చేశారు. పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందించారు.




- నేడు బడ్జెట్ ప్రవేశపెట్టనున్న 'భట్టి'
- గతేడాది కేటాయింపులు అంతంతే
- మెరుగుపడని విద్య, వైద్యారోగ్యం, ఉపాధి
- అసంపూర్తిగా సాగునీటి ప్రాజెక్టులు
- వంతెనలు లేక రాకపోకలకు ఇబ్బందులు
- ఈ బడ్జెట్‌పైనే జిల్లావాసుల ఆశలు
- ఇప్పటికే ప్రతిపాదనలు పంపిన ఎమ్మెల్యేలు
- ఉమ్మడి జిల్లాపై వరాల జల్లు కురిపించేనా?

కాంగ్రెస్ సర్కార్ శుక్రవారం అసెంబ్లీలో రాష్ట్ర బడ్జెట్ ప్రవేశ పెట్టనుంది. డిప్యూటీ సీఎం, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క ఈ పద్దు చదవనున్నారు. బడ్జెట్‌లో జిల్లాకు ఒనగూరే చర్యలు ఏవైనా ఉంటాయా.. అని జిల్లా ప్రజలు గంపెడాశలు పెట్టుకున్నారు. గతేడాది బడ్జెట్‌లో నామమాత్రంగా జిల్లాకు కేటాయింపులు జరిగినా ఒక్క రూపాయి కూడా విడుదల కాలేదు. నేటి బడ్జెట్‌పై జిల్లా ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. ప్రధానంగా ఏళ్లుగా ఎన్నో ప్రాజెక్టు పెండింగ్‌లో ఉన్నాయి. వాటికి నిధులు కేటాయిస్తారా.. అనేది చూడాల్సిందే. కొన్ని ప్రాజెక్టు అసంపూర్తిగా ఉండగా, మరికొన్ని ప్రారంభించాల్సి ఉంది. రహదారులు, బ్రిడ్జీల నిర్మాణంపై ప్రజలు ఆశలు పెట్టుకున్నారు.



- జిల్లాపై 'భట్టి' వరాలు కురిపించేనా?
- ఎయిర్‌పోర్టు నిర్మాణ పనులను వేగిరం చేస్తామన్న గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్లా
- భూసేకరణకు నిధులు కేటాయించేనా?
- కొరాటా-చనాకాపై పట్టింపు శూన్యం
- ముందుకు సాగని పిప్పల్‌కోటి, కుప్టి పనులు..




**(ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి)**

రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి మల్లు భట్టువిక్రమార్క నేడు అసెంబ్లీలో ప్రవేశపెట్టనున్న బడ్జెట్‌పై జిల్లా వాసులు గంపెడాశలు పెట్టుకున్నారు. 2026-27 ఆర్థిక సంవత్సరానికి ప్రవేశ పెట్టనున్న ఈ బడ్జెట్‌లో భట్టి జిల్లాపై వరాలు కురిపిస్తారా..? లేదా.. మొండి చెయ్యి చూపుతారా? అనేది శుక్రవారం తేలిపోనుంది. బడ్జెట్ సమావేశాల ప్రారంభం రోజు రాష్ట్ర గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్లా ఉభయ సభలనుద్దేశించి ప్రసంగించారు. వరంగల్, ఆదిలాబాద్ ఎయిర్పోర్టుల నిర్మాణ పనులు వేగిరం చేస్తామని ప్రస్తావించారు. ఈ నేపథ్యంలో భూసేకరణ కోసం రాష్ట్ర బడ్జెట్‌లో నిధులు కేటాయించే అవకాశాలున్నట్లు నాయకులు చెబుతున్నారు.

**'కొరాటా-చనాకా' పనులు...**

తెలంగాణ-మహారాష్ట్ర సరిహద్దులో పెన్‌గంగా నదీ భూభాగంలో ఇరు రాష్ట్రాల సరిహద్దులు.. కోరాటా-చనాకా గ్రామాల మధ్య నిర్మించిన బ్యారేజ్ పూర్తయింది. దీని కింద పంప్ హౌస్, ఎల్పీపీ కెనాళ్ల నిర్మాణాలూ పూర్తయ్యాయి. ఇక పంటచేల వరకు సాగునీరు సరఫరా చేసేందుకు చేపట్టిన డిస్ట్రిబ్యూటరీ పనులు పెండింగ్‌లో ఉన్నాయి. ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి ఈ బ్యారేజ్ నుంచి నీళ్లను ఎత్తిపోసి ప్రధాన కెనాల్లోకి పారేలా ప్రారంభోత్సవం చేశారు. ఆ తర్వాత జిల్లా ఇంచార్జీ మంత్రి జూపల్లి కృష్ణారావు కూడా పర్యటించికొరాటా-చనాకా బ్యారేజ్ పనులపై సమీక్షించారు. మిగులు పనులు పూర్తి చేస్తా మని ప్రకటించారు. ఈ నేపథ్యంలో డిస్ట్రిబ్యూటరీ పనుల కోసం భూసేకరణ, నిర్మాణ పనులన్నింటికీ కలిపి సుమారు రూ.800 కోట్ల వరకు ఇంకా పనులు పెండింగ్‌లో ఉన్నాయి. వాటిని పూర్తి చేసిన పక్షంలో ఎల్పీపీ కెనాల్ ద్వారా సుమారు 37వేల ఎకరాలకు సాగునీరు అందే అవకాశముంది. ఇక కొరాటా-చనాకా బ్యారేజ్ కిందనే పిప్పల్ కోటిఠి జర్వాయర్ నిర్మాణం కూడా చేపట్టాల్సి ఉంది. గతంలో రిజర్వాయర్ పనులు ప్రారంభించినా మొదటి దశలోనే నిలిచిపోయాయి. బ్యారేజ్ నుంచి నీళ్లు ఎత్తిపోయడం ద్వారా పిప్పల్కోటి రిజర్వాయర్‌ను నింపుతున్నారు. అక్కడి నుంచి మరో 10వేల ఎకరాల వరకు సాగునీరు అందించేలా దీని డీపీఆర్ రూపొందించారు. ఎల్పీపీ, కొరాటా-చనాకా కెనాళ్లు కలిపి 50వేల ఎకరాల వరకు సాగునీరు అందించేలా ఈ ప్రాజెక్ట్ రూపకల్పనలో ఉంది. అయితే, పిప్పల్కోటి రిజర్వాయర్ పనులకు ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవ ఆటంకంగా మారింది. బోథ్ నియోజకవర్గంలోని కుప్టి ప్రాజెక్ట్ నిర్మించాలని 2018లో జీవో జారీ చేశారు. అప్పట్లో రూ.700కోట్ల అంచనా వ్యయం, 5.3 టీఎంసీలతో ఈ ప్రాజెక్ట్ నిర్మించాలని బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్ణయించింది. అయితే, ఒక్క అడుగు కూడా దీంట్లో ముందుకు పడలేదు. ఏటా దీని ఎస్ఎస్ఆర్ రేట్లు మారుతూ వచ్చాయి. 2024-25 అంచనా వ్యయం రూ.1,700 కోట్లకు చేరుకుం ది. ఈ ఆర్థిక సంవత్సరంలో ఎస్ఎస్ఆర్ రేట్లు పెరగాల్సి ఉంది. ఇప్పటికైనా ఈ ప్రాజెక్ట్ నిర్మాణం కోసం అడుగు పడుతుందా..? లేదా..? అనేది చూడాల్సిందే. పీపుల్స్ మార్చ్ పాదయాత్రను సీఎల్పీ నేతగా మల్లు భట్టివిక్రమార్క బజార్హెత్నూర్ మండలం నుంచి ప్రారంభించారు. 8వేల ఎకరాలకు సాగునీరు అందించేలా అప్పట్లో పిప్రి వద్ద లిఫ్ట్ ఇరిగేషన్ కోసం ప్రతిపాదన చేశారు. అయితే, దానికి ఇప్పటివరకు అతీగతి లేదు. ఈ బడ్జెట్ లోనైనా పెండింగ్ ప్రాజెక్టులకు నిధులు విడుదలవుతాయో.. లేదో... చూడాల్సిందే.



**పొలాలకు రోడ్లు వేయాలి**

వ్యవసాయ పొలాలకు వెళ్లేందుకు సరైన రోడ్లు లేక రైతులు ఇబ్బంది పడుతున్నారు. ఈ విషయం అసెంబ్లీలో అనేకసార్లు ప్రస్తావించి ప్రతిపాదనలూ అందజేశాం. బీటీ రోడ్లకు మరమ్మతు చేయాలి. వానాకాలం కంటే ముందే లోతట్టు ప్రాంతాల వద్ద బ్రిడ్జీలు నిర్మించాలి. కొరాట-చనాకాకు నిధులు విడుదల చేసి ప్రాజెక్టును పూర్తి చేయాలి. సాత్నాల ఆయకట్టు కెనాల్ లైనింగ్ పనులు చేపట్టాలి. ఇందుకు నిధులు కేటాయించాలి.

**- పాయల్ శంకర్, ఆదిలాబాద్ ఎమ్మెల్యే**

**బడుల్లో వసతులు కల్పించాలి...**

గురుకులాలు, ఆశ్రమ పాఠశాలల్లో కనీస మౌలిక వసతులు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బెడ్లు లేక పలు పాఠశాలల్లో కింద పడుకుంటున్నారు. నియోజకవర్గంలో తాగు, సాగునీటి సమస్యలు పరిష్కరించాలి. కేసీఆర్ సర్కారు ప్రారంభించిన అనేక పథకాలను ఈ ప్రభుత్వం విస్మరిస్తోంది. వాటిని పూర్తి చేసే దిశగా చర్యలు తీసుకోవాలి.

**- అనిల్ జాదవ్, బోథ్ ఎమ్మెల్యే**

## ఉమ్మడి జిల్లాకు 13మంది తహసీల్దార్లు

### ప్రమోషన్ కల్పిస్తూ జిల్లాలకు కేటాయింపు

**ఆదిలాబాద్, మార్చి 19 (ప్రభాత సమాచారం)**

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు 13మంది తహసీల్దార్లను ప్రభుత్వం కేటాయించింది. మల్టీ జోన్ 1, 2 పరిధిలో నాయబ్ తహసీల్దార్లు (డీటీ)లుగా పనిచేస్తున్న వారికి తహసీల్దార్లుగా ప్రమోషన్ కల్పించింది. వారిని ఆయా జిల్లాలకు కేటాయించింది. ఈ మేరకు రాష్ట్ర భూ పరిపాలనశాఖ ముఖ్య కమిషనర్ (సీసీఎల్) డీఎస్. లోకేశ్కుమార్ ఉత్త ర్వులు జారీ చేశారు. జనగణన, ఓటర్ల ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) కార్యక్ర మాలు త్వరలో చేపట్టనుండటం తోపాటు ప్రభుత్వం ప్రజాపాలన - ప్ర గతి ప్రణాళిక పేరిట 99 రోజుల కార్యాచరణను ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోంది. ఆయా కార్యక్రమాల నిర్వ హణలో కీలకమైన తహసీల్దార్ల కొరత ఉండకూడదని ప్రభుత్వం భావించిం ది. ఇందుకు గాను రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో పనిచేస్తున్న వారిని ఉమ్మడి జిల్లాకు కేటాయించింది. వీరికి ఆయా జిల్లాల కలెక్టర్లు మండలాలను కేటాయించనున్నారు. కాగా, వీరి రాకతో తహసీల్దార్ల కొరత కొంత దూరం కానుంది.

## జాతీయస్థాయి పోటీలకు ఎంపిక

**మంచిర్యాల, మార్చి 19 (ప్రభాత సమాచారం)**

మంచిర్యాల పట్టణానికి చెందిన బోనగిరి శ్రీహర్షవర్ధన్ జాతీయస్థాయి మాస్టర్స్ బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికయ్యారని జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పుల్లూరు సుధాకర్ తెలిపారు. ఫిబ్రవరి 14 నుంచి 16 వరకు హైదరాబాద్‌లో జరిగిన మాస్టర్స్ బ్యాడ్మింటన్ రాష్ట్రస్థాయి పోటీలలో హైదరాబాద్ కు చెంది న రేష్మ మన జిల్లా క్రీడాకారుడు శ్రీహర్షవర్ధన్‌లు పాల్గొని ఫైనల్‌కు చేరుకొని రన్నర్స్‌గా నిలిచారు. మార్చి 21 నుంచి 25 వరకు గోవాలో జరగను న్న జాతీయ స్థాయి మాస్టర్స్ బ్యాడ్మింటన్ పోటీలలో శ్రీహర్షవర్ధన్ పాల్గొననున్నట్టు తెలిపారు. జాతీయస్థాయి బ్యాడ్మిం టన్ పోటీలకు ఎంపికైన శ్రీహర్షవర్ధన్‌ను జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షుడు ముఖేష్ గౌడ్, ఉపాధ్యక్షులు భాస్కర్ల వాసు, మీనా రెడ్డి, ట్రెజరర్ సత్యపాల్ రెడ్డి, జాయిం ట్ సెక్రెటరీ రమేష్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు, సీనియర్ క్రీడా కారులు తదితరులు అభినందించారు.








# ఎన్టీఆర్ 'డ్రాగన్' రికార్డ్ బ్రేకింగ్ బడ్జెట్!

మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ కథానాయకుడిగా ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా డ్రాగన్ తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. `కేజీఎఫ్`, `సలార్` చిత్రాలను మించి డ్రాగన్ ఉంటుందనే ప్రచారం ఇప్పటికే పతాక స్థాయిలో జరుగుతోంది. సినిమా నెక్స్ట్ లెవల్ యాక్షన్ సన్నివేశాలతో నిండిపోతుందని అభిమానుల అంచనా వేస్తున్నారు. అందుకు తగ్గట్టే సినిమా కోసం వందల కోట్లు ఖర్చు చేస్తున్నారు. ఈనేపథ్యంలో సినిమా గురించి ఓ ఇంట్రెస్టింగ్ విషయం వెలుగులోకి వచ్చింది. ఇటీవల చిత్ర యూనిట్ జోర్డాన్ దేశంలోని అందమైన లోకేషన్లలో కీలకమైన షెడ్యూల్‌ను పూర్తి చేసింది.అక్కడ ఒక్క రోజు షూటింగ్ కోసమే నిర్మాత దాదాపు కోటిన్నర రూపాయలు ఖర్చు చేసినట్లు తెలిసింది. ఒకే ఒక్క రోజు షూటింగ్ కోసం ఇంత భారీ మొత్తం వెచ్చించడం అనేది చాలా అరుదుగా జరుగుతోంది. గతంలో `బాహుబలి`, `ఆర్ ఆర్ ఆర్` లాంటి చిత్రాల కోసమే ఈ రేంజ్లో ఖర్చు చేసారు. ఆ తర్వాత మరే చిత్రానికి ఇంత ఖర్చు రూపంలో జరగలేదు. సహజంగా సెట్స్ కోసం కోట్లు ఖర్చు చేస్తారు. కానీ వన్ డే షూట్ కోసం మాత్రం కోటి ఖర్చు చేయడం అన్నది అరుదుగానే చెప్పాలి. కేవలం లొకేషన్ పర్మిషన్లు, భారీ క్రూ వసతి, అత్యాధునిక సాంకేతిక పరికరాల కోసమే ఈ స్థాయిలో వ్యయం చేసినట్లు సమాచారం.ప్రశాంత్ నీల్ సినిమాలంటేనే విజువల్ గ్రాండియర్. `కేజీఎఫ్`, `సలార్` చిత్రాలతో ఆయన సృష్టించిన ఇంపాక్ట్ అందరికీ తెలిసిందే. ఇప్పుడు ఎన్టీఆర్ కోసం అంతకు మించిన ఒక పీరియాడిక్ గ్యాంగ్‌స్టర్ డ్రామాను సిద్ధం చేస్తున్నారు. జోర్డాన్ వంటి దేశాల్లో షూటింగ్ చేయడం వల్ల వచ్చే విజువల్ క్వాలిటీ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలుస్తాయి అనడంలో ఎలాంటి సందేహం లేదు. ప్రతి ఫ్రేమ్ రిచ్‌గా ఉండాలనే ఉద్దేశంతో నిర్మాత ఎక్కడా రాజీ పడకుండా ఇంత భారీ బడ్జెట్‌ను కేటాయించారు. ఈ భారీ వ్యయం వెనుక మరో ఇంట్రెస్టింగ్ రీజన్ కూడా ఉంది. షూటింగ్‌లో పాల్గొన్న అంతర్జాతీయ సాంకేతిక నిపుణులు, భారీ తారాగణం వంటివి కూడా కారణాలే.యాక్షన్ సన్నివేశాల కోసం విదేశీ స్టంట్ మాస్టర్లను రంగంలోకి దించారు. రాజీ లేని నిర్మాణం, ప్రశాంత్ నీల్ విజన్, ఎన్టీఆర్ పవర్‌ఫుల్ పర్ఫార్మెన్స్ అన్నీ కలిపి సినిమాను నెక్స్ట్ లెవల్లో నిలబెట్టే అవకాశం లేకపోలేదు. ఇప్పటికే ఇండియాస్ మోస్ట్ అవైటెడ్ ప్రాజెక్ట్ లుగా `వారణాసి`, బన్నీ సినిమాలు కనిపిస్తున్నాయి. ఈ రెండు సినిమాల్ని ఇంటర్నేషనల్ మార్కెట్ కి కనెక్ట్ చేస్తున్నారు. నాని హీరోగా నటిస్తోన్న `ది ప్యారడైజ్`ను కూడా గ్లోబల్ స్థాయిలో రిలీజ్ చేయాలనే ప్లాన్ లో ఉన్నారు. వీటికి ధీటుగా తారక్ చిత్రాన్ని రిలీజ్ చేసే అవకాశాలు లేకపోలేదు.

# సాంగ్ రిలీజ్ చేయనున్న రకుల్!

'కోర్ట్' సినిమాతో వెండితెరపై మ్యాజిక్ క్రియేట్ చేసిన క్రేజీ జంట హర్ష రోషన్, శ్రీదేవి.. 'బ్యాండ్ మేళం'తో మరోసారి అలరించేందుకు సిద్ధం అవుతున్నారు. సతీష్ జవ్వాజి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం మార్చి 26న థియేటర్లలోకి వచ్చేందుకు సిద్ధంగా ఉంది. విడుదలకు సమయం దగ్గరపడుతుండటంతో చిత్రబృందం ప్రమోషన్స్‌లో వేగం పెంచింది. దీంతో బ్యాక్ టు బ్యాక్ అప్డేట్స్ ఇస్తూ ప్రేక్షకుల్లోకి మరింత తీసుకెళ్లేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈ మేరకు తాజాగా రకుల్ ప్రీత్ సింగ్‌ను రంగంలోకి దించారు మేకర్స్. ఈ సినిమా నుంచి 'ఎక్కడి దొంగలు అక్కడే గప్ చిప్' లిరికల్ సాంగ్‌ను మార్చి 20 సాయంత్రం 6:06 గంటలకు విడుదల రకుల్ ప్రీత్ సింగ్ రిలీజ్ చేయబోతున్నట్లు ప్రకటించారు మేకర్స్. బ్లాక్ బస్టర్ రచయిత కోన వెంకట్ నిర్మాణ సారథ్యంలో ఈ చిత్రం రూపు దిద్దుకుంది. మ్యాంగో మాస్ మీడియా సమర్పణలో కోన ఫిల్మ్ కార్పొరేషన్ బ్యానర్‌పై కావ్య, శ్రావ్య ఈ మూవీని నిర్మించారు. సతీష్ జవ్వాజీ దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటి వరకు వదిలిన కంటెంట్ ఆడియెన్స్‌లో ఇంట్రెస్ట్‌ను క్రియేట్ చేయగా.. సినిమా కోసం ఈగర్‌గా వెయిట్ చేస్తున్నారు.



# సిద్ధు 'సినిమా' షురూ!

టాలీవుడ్ హీరో సిద్ధు జొన్నలగడ్డ గతేడాది రొమాంటిక్ ఎంటర్‌టైనర్ తెలుసు కదా మూవీతో ప్రేక్షకులను అలరించాడు. నీరజ కోన దర్శకత్వం వహించిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ఫర్వాలేదనిపించింది. ఈ సినిమాలో రాశీ ఖన్నా, శ్రీనిధి శెట్టి హీరోయిన్లుగా నటించారు. ఇక కొత్త ఏడాదిలో ఇప్పటివరకు ఏ ప్రాజెక్ట్ అనౌన్స్ చేయలేదు మన యంగ్ హీరో.తాజాగా ఇవాళ ఉగాది సందర్భంగా తన నెక్స్ట్ ప్రాజెక్ట్ అఫీషియల్ అనౌన్స్ చేశారు. కొత్త చిత్రానికి సంబంధించి పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ ఈ మూవీకి అనిల్ కుమార్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ ఈవెంట్‌కు నిర్మాత సూర్య దేవర నాగవంశీ కూడా హాజరయ్యారు. ఈ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాలు బ్యానర్సపై నిర్మిస్తున్నారు. ఈ మూవీ రెగ్యులర్ షూటింగ్ ఏప్రిల్ నుంచి ప్రారంభం కానుందని వెల్లడించారు.



- అంతరించిపోతున్న పక్షిజాతి
- రేడియేషన్, క్రిమిసంహారక మందుల ప్రభావం
- కొన్నేళ్లలో మొత్తం కనుమరుగు..
- ఆందోళన చెందుతున్న పక్షి ప్రేమికులు
- సంరక్షించుకోవాలని పిలుపు
- నేడు ఊర పిచ్చుకల దినోత్సవం

# కిల..కిల రాగాలేవి..?



ప్రకృతి, మానవునికి.. మానవునికి, పక్షులకు విడదీయరాని అనుబంధాలు.. ఒక్కొక్క పక్షిది ఒక్కొక్క రకమైన అనుబంధమైతే ఊర పిచ్చుకలది మానవుడితో విడదీయరాని అనుబంధం.. ప్రకృతిలో పక్షిజాతి, మానవజాతి ఏర్పడినప్పటి నుంచి ఈ అనుబంధం కొనసాగుతూ వచ్చింది.. మారుతున్న పరిణామాల నేపథ్యంలో మానవులకు, పక్షులకు మధ్య అనుబంధం తెగుతోంది.. ప్రత్యేకించి ఊర పిచ్చుకలు రైతులతో, రైతు కుటుంబాలతో ఉన్న అనుబంధం అంతా, ఇంతా కాదు... పిల్లలు, పెద్దలు అన్న తేడాలు లేకుండా అందరి మధ్య తమదైన ప్రత్యేకతను చాటుతూ రివ్వురివ్వున ఎగురుతూ ఉండేవి.. పంటలు పండగానే రైతన్నలు తమకు అన్ని విధాలా మేలు చేస్తున్న పిచ్చుకలు ఆకలితో ఇబ్బందులు పడకూడదని జొన్న, వరి, సజ్జ వంటి కంకులను తమ ఇళ్లలో వేలాడదీసేవారు.. ఆ గింజలు తిని ఆ ఇంటి ముంగిట ఉన్న తొట్లలో లేదా, కుండలలో ఉండే నీటిని తాగి ఆనందించేవి. ఆపై చేదురుబావుల వద్దకు చేరుకొని వేసవిలో అక్కడ నిలువ ఉండే నీటిలోనూ, పారే కాలువలోనూ మునిగి తేలుతూ చేసే సందడి అంతా ఇంతాకాదు.. అటువంటి ఆ పిచ్చుకల కిచకిచలు వినిపించని పరిస్థితులు దాపురించాయి.. ఈ పరిస్థితులు ఇలాగే కొనసాగితే మరో నాలుగైదు సంవత్సరాల్లో ఒక్క పిచ్చుక కూడా కనిపించని పరిస్థితులు కనిపిస్తున్నాయి.. పాసర్ డొమెస్కిస్ అనే శాస్త్రీయ నామంతో పిలువబడే ఊరపిచ్చుక రైతులకు అన్ని రకాలుగా మేలు చేస్తూనే వాతావరణంలోనూ, ఆహారపు గొలుసులోనూ తమవంతు పాత్రను నిర్వహించేవి. గత 15సంవత్సరాల క్రితం వరకు పంట చేళ్లలోనూ, ఇండ్లలోనూ సందడి..సందడిగా కనిపించే ఊరపిచ్చుకలు పంట చేళ్ళకు హానికలిగించే క్రిమికీటకాదులను తినివేసి రైతులకు అధిక దిగుబడి రావడానికి తమవంతు పాత్రను నిర్వహించేవి.. రైతులకు మిత్రులుగా ఉండడంతో పాటు పిల్లలకు వినోదాన్ని కలిగించేవి. గద్దలు, పాములు వంటి వాటికి ఆహారమవుతూ ఆహారపు గొలుసులో తన వంతు పాత్రను నిర్వహించేవి.. అటువంటి పిచ్చుకలు తమ ఇళ్ళలో గూళ్లు పెట్టుకొని గుడ్లు పెట్టి పిల్లలను తయారు చేసుకునేలా అవకాశాలను రైతులు, పల్లె ప్రజలు కల్పించే వారు.. అప్పట్లో ఉండే పూరి గుడిసెలు, మిద్దెల్లో గూళ్లు అల్లుకొని గుడ్లు పెట్టి పిల్లలను తయారు చేసుకునేవి.. బయటకు వెళ్లి ఆహశాన్ని తీసుకొచ్చి తమ పిల్లలకు ఆహారం పెట్టే దృశ్యాలు, మాతృత్వపు మమకారాలను చాటేవి.. ఆరుబయట ఆర బోసిన ధాన్యాలను తినేందుకు వచ్చినప్పుడు పిల్లలు చాటలను అడ్డపెట్టి తాడు సహాయంతో ఆ చాటను లాగి పిచ్చుకలు చాటకింద పడగానే ఉత్సాహంగా వాటిని పట్టుకొని పసుపు, కుంకాలను రాసి ఉత్సాహంగా వాటిని వదిలేసి కేరింతలు కొట్టడం.. తిరిగి మరుసటి రోజు కనిపంచగానే అదొరకమైన ఆనందానుభూతిని పొందేవారు.. ఇళ్ళల్లో ఉండే అద్దాలను చూసుకుంటూ ఆ పిచ్చకలు అక్కడ కనిపిస్తున్న దృశ్యం తనదేనని గుర్తించక అద్దాలను పొడిచే దృశ్యాలు ఆకట్టుకునేవి.. ఇటు వంటి దృశ్యాలు అటుంచి కనీసం పిచ్చుకలు కనిపించని పరిస్థితులు రోజురోజుకు ఎక్కువవుతున్నాయి.

### రేడియేషన్, క్రిమి సంహారక మందులతో కనుమరుగు...

ఊరపిచ్చుకలతో పాటు అనేక పక్షిజాతులు అంతరించిపోవడానికి ఆధునిక కాలంలో పెరుగుతున్న సాంకేతిక పరిజ్ఞానమే ప్రధాన కారణమని పలువురు జంతుశాస్త్రవేత్తలు అభిప్రాయపడుతున్నారు. సెల్‌ఫోన్ టవర్లు, ఇతర రేడియేషన్ కలిగించే అంశాలు ఊరపిచ్చుకలు అంతరించిపోవడంలో ప్రధాన పాత్ర పోషిస్తున్నాయి.. ఈ రేడియేషన్ కారణంగా ప్రత్యుత్పత్తి సామర్థ్యాలను పిచ్చుకలు కోల్పోతున్నాయి.. వీటితో పాటు సహజసిద్ధమైన ఎరువులను రైతులు పొలాల్లో వాడకుండా రసాయన ఎరువులను, క్రిమి సంహారక మందులను వాడడం, చనిపోయిన క్రిమికీటకాలను తిని పిచ్చుకలు విషపూరితమై మరణిస్తున్నాయి.. వీటికి తోడు ఇళ్లల్లో అవి నివసించడానికి ఏర్పాట్లు లేకపోవడం, కనీస ధాన్యం, మంచినీరు కూడా లభించని పరిస్థితులు ఉండడంతో ఈ జాతి పక్షులు అంతరించిపోతున్నట్లు పరిశోధకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

### ఇలా అభివృద్ధి పర్చవచ్చు....

పొలాల్లో వాడే రసాయన, క్రిమిసంహారక మందుల స్థానాల్లో జీవులకు హాని కలిగించని ప్రకృతి సిద్ధమైన మందులను, ఎరువులను వాడడంతో పాటు ఇళ్లల్లో ప్రత్యేక గూళ్ళను నిర్మించి ధాన్యం, మంచినీటిని ఏర్పాటు చేస్తే కొంతమేరకు ప్రయోజనం ఉంటుందన్న అప్రపాయాలు వ్యక్తమవుతున్నాయి.. ప్రజలు ఒక పిచ్చుక విషయంలోనే కాకుండా మిగిలిన జీవరాశి మనుగడకు కూడా కృషి చేయాల్సిన అవసరముందని అభిప్రాయపడుతున్నారు.

### 2011 నుంచి పిచ్చుకల దినోత్సవ వేడుకలు

భూగోళంలో అత్యంత వేగంగా అంతరించిపోతున్న పక్షిజాతుల్లో పిచ్చుకలు మొదటి స్థానంలో ఉన్నట్లు పరిశోధనల ద్వారా పలువురు గుర్తించారు. నేచర్ ఫరెవర్ సొసైటీ వారు ఈ ప్రమాదాన్ని గుర్తించి పిచ్చుకలను రక్షించుకోవాల్సిన ఆవశ్యకత గురించి ముమ్మరంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. మహ్మద్ దిలావర్ అనే పక్షి సంరక్షణ ఉద్యమకారుడు ఇందుకు తన వంతు పాత్రను నిర్వహించారు. ఈ కారణంగానే 2011 మార్చి 20నుంచి ప్రతి సంవత్సరం మార్చి 20న పిచ్చుకల దినోత్సవ వేడుకలను నిర్వహించాలని ఇచ్చిన పిలుపు మేరకు ప్రతియేటా వేడుకలను నిర్వహిస్తున్నారు.





■ ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి


అతివలను అంగడి సరుకుగా మార్చేశారు. గిరిజనుల పేదరికం, నిరక్షరాస్యత, అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని అక్రమంగా తరలిస్తూ అమ్మేస్తున్నారు. తాజాగా కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూర్ మండలానికి చెందిన ఇద్దరు గిరిజన అమ్మాయిలకు ఓ ముఠా మాయమాటలు చెప్పి మధ్యప్రదేశ్ రాష్ట్రానికి తరలించినట్లు తెలిసింది. పెళ్లి పేరుతో ఒక్కొక్కరిని రూ.2.50 లక్షల చొప్పున ఓ ముఠాకు విక్రయించినట్లు సమాచారం. బాధిత అమ్మాయిల తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు విచారణ జరిపిన పోలీసులు ముఠా గుట్టురట్టు చేసినట్లు తెలుస్తోంది. ముఠాలోని మంచిర్యాల జిల్లాకు చెందిన ఓ మహిళతోపాటు ఇద్దరు పురుషులు పోలీసుల అదుపులో ఉన్నట్లు సమాచారం. జిల్లా నుంచి ప్రత్యేక పోలీసు బృందం మధ్యప్రదేశ్ రాష్ట్రానికి వెళ్లి బాధిత అమ్మాయిలను అక్రమార్కుల చెరనుంచి విడిపించేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిసింది. అక్కడ బాధితులు పదుల సంఖ్యలో ఉన్నట్లు తెలుస్తోంది. అక్రమ రవాణాలో సూత్రధారులు, పాత్రధారులను పట్టుకునే దిశగా దర్యాప్తు జరుగుతున్నట్లు సమాచారం. నేడో రేపో పోలీసులు ముఠా అరెస్టు చూపే అవకాశం ఉంది. గతేడాది సైతం ఆసిఫాబాద్‌కు చెందిన ఓ ముఠా మహబూబాబాద్ జిల్లా రేకులతండాకు చెందిన ఓ మహిళతోపాటు ఆసిఫాబాద్ మండల పరిధిలోని ఓ యువతిని మధ్యప్రదేశ్‌లో విక్రయించారు.





# ఏజెన్సీలో 'మానవ వేట'

- ■ బట్టబయలైన మానవ అక్రమ రవాణా ముఠా గుట్టు!
- ■ ఏడాదిగా అమ్మాయిలను అమ్మేశారు!
- ■ కుమ్రంభీం జిల్లా బెజ్జూరు నుంచి ఇద్దరి తరలింపు
- ■ మధ్యప్రదేశ్‌లో విక్రయించిన ముఠా సభ్యులు
- ■ పెళ్లి పేరిట ఒక్కొక్కరిని రూ. 2.50 లక్షలకు అమ్మేసిన వైనం
- ■ నిందితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు
- ■ బయటపడుతున్న చీకటి కోణాలు.
- ■ పేదరికం, అమాయకత్వమే పెట్టుబడిగా రెచ్చిపోతున్న దళారులు
- ■ మధ్యప్రదేశ్‌లో బందీలుగా పదుల సంఖ్యలో బాధితులు
- ■ గతంలో కానిస్టేబుల్ హస్తం.. ఇప్పుడు మళ్లీ కలకలం.
- ■ మధ్యప్రదేశ్‌కు ఆసిఫాబాద్ జిల్లా యువతుల అక్రమ రవాణా
- ■ పోలీసుల అదుపులో ముగ్గురు ■ విచారణ వేగవంతం
- ■ చెర నుంచి విడిపించేందుకు వెళ్లిన బృందాలు




ఏజెన్సీ ప్రాంతాల్లోని గిరిజన అమాయక మహిళలకు మాయ మాటలు చెప్పి మానవ అక్రమ రవాణాకు పాల్పడుతున్న ముఠాను పోలీసులు అదుపులో తీసుకున్నారు. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూర్ మండలానికి నుంచి ఇద్దరు మహిళలను మధ్యప్రదేశ్ రాష్ట్రానికి తరలిస్తున్నట్లు వచ్చిన పక్కా సమాచారంతో గురువారం రంగంలో దిగిన పోలీసులు మంచిర్యాల్- మధ్యప్రదేశ్‌కు చెందిన ముగ్గురు వ్యకులను అదుపులో తీసుకున్నారు. జిల్లాలో గుట్టు చప్పుడు కాకుండా గత కొంతకాలంగా మహిళల అక్రమ రవాణా జోరుగా సాగుతుంది. కొంతమంది జిల్లాలో ముఠాగా ఏర్పడి మహిళలకు పెళ్లి, డబ్బు ఉపాధి, పేరిట ఆశ చూపి మధ్యప్రదేశ్ లాంటి రాష్ట్రాలకు తీసుకెళ్లి విక్రయిస్తున్నారు. ఒక్కోక్క మహిళను సుమారు రెండు నుంచి మూడు లక్షల వరకు విక్రయిస్తున్నట్టు సమాచారం. ఇందులో అధికంగా ఏజెన్సీ ప్రాంతాల్లోని గిరిజన, ఒంటరి, వితంతు మహిళలే లక్ష్యంగా చేసుకొని ముఠా అక్రమ రవాణా చేస్తున్నారు.

**వెట్టిచాకిరి.. వ్యభిచార గృహాల్లో...**

జిల్లాలోని ఏజెన్సీ గ్రామాల్లో నివసిస్తున్న మహిళలను కొందరు దళారులు టార్గెట్ గా చేసుకొని మానవ అక్రమ రవాణాకు పాల్పడుతున్నారు. ఆకర్షణమైన రంగు రూపం ఉన్న మహిళలను ఈ ఊబిలోకి దింపుతున్నారు. బలహీన వర్గాలకు చెందిన ప్రజలు. ప్రధానంగా మహిళలు మానవ అక్రమ రవాణాకు బలవుతున్నారు. ప్రధానంగా ఏజెన్సీ ప్రాంతాలకు చెందిన కొందరు పేదరికాన్ని భరించలేక గత్యంతరం లేని పరిస్థితుల్లో వెట్టిచాకరి వ్యభిచారం వైపు వెళ్తున్నారు. ఇదేవిధంగా కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో ఏటా పదుల సంఖ్యలో బాలబాలికలు అదృశ్యం అవుతున్నట్టు సమాచారం. అందులో చాలా మంది ఆచూకీ శాశ్వతంగా లభించడం లేదు. గతంలోనూ ఇలాంటి ముఠాలను జిల్లా పోలీసులు పట్టుకుంటున్నప్పటికీ నిందితులలో ఎలాంటి మార్పులు రావటం లేదు.

**గత ఏడాది 9 మంది అరెస్టు...**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా గత ఏడాది అసిఫాబాద్ మండలానికి చెందిన ఇద్దరు మహిళలను పెళ్లి పేరిట ఆసిఫాబాద్ కు చెందిన కొందరు దళారులు మధ్యప్రదేశ్ లోని వ్యభిచార గృహం నిర్వహించే మహిళకు విక్రయించారు. అక్కడ దుర్భర పరిస్థితుల నుంచి తప్పించుకొని వచ్చిన ఓ మహిళా జిల్లా పోలీసులకు ఫిర్యాదు చేయటంతో మానవ అక్రమ రవాణా చేస్తున్న అసిఫాబాద్ చెందిన 9 మందిని పోలీసులు అరెస్టు చేశారు. ఇదులో ఓ కానిస్టేబుల్ ఉండటం అప్పట్లో కలకలం సృష్టించింది. మళ్లీ తాజాగా ఇప్పుడు బెజ్జూర్ మండలంలో మానవ అక్రమ రవాణా ఘటనా వెలుగులోకి రావడంతో పోలీసులకు సవాల్‌గా మారింది.

---

ప్రభాత సమాచారం, హెల్త్ డెస్క్

ఏటా డయాబెటిస్ కేసులు పెరుగుతున్నాయి. చిన్నా పెద్దా అనే తేడా లేకుండా చాలామంది ఈ వ్యాధి బారిన పడుతున్నారు. దేశంలో 10 కోట్లకు పైగా మధుమేహ బాధితులు ఉన్నారని పలు అధ్యయనాలు పేర్కొంటున్నాయి. ఇక ఒక్కసారి డయాబెటిస్ ఎటాక్ అయ్యిందంటే జీవనశైలిలో ఎన్నో మార్పులు చేసుకోవాల్సి వస్తుంది. అయితే ఈ వ్యాధి విషయంలో అతి పెద్ద సమస్య, దీని లక్షణాలు ఆలస్యంగా గుర్తించడమేనట. అయితే ఉదయం నిద్రలేచిన తర్వాత కొన్ని రకాల లక్షణాలు కనిపిస్తే అలర్ట్ కావాల్సిందే అని నిపుణులు అంటున్నారు. అవేంటో ఇప్పుడు చూద్దాం.

## డయాబెటిస్ లక్షణాలు ఉన్నాయా..?





### ▸▸ అయితే అలర్ట్‌గా ఉండాల్సిందే

**అంటువ్యాధిలా డయాబెటిస్ :** ప్రజల జీవనశైలిలో మార్పులతో పాటు ఫ్రైడ్, జంక్ ఫుడ్ నిత్య జీవితంలో భాగమైంది. దీంతో పాటు మద్యం అలవాటు పెరిగిపోతోంది. వేళకు నిద్ర పోకపోవడం, ఆలస్యంగా మేల్కోవడం కూడా టైప్-2 డయాబెటిస్ పెరగడానికి కారణమవుతోంది. ప్రస్తుతం దేశంలో డయాబెటిస్ అనే వ్యాధి ఒక అంటువ్యాధిలాగా వ్యాపిస్తోంది.

**మీలో ఇలాంటి లక్షణాలు కనిపిస్తున్నాయా? :** ఉదయం నిద్ర లేచిన సమయంలో కొన్ని లక్షణాలు కనిపిస్తే అస్సలు నిర్లక్ష్యం చేయొద్దని డాక్టర్ అజిత్ చెబుతున్నారు. ముఖ్యంగా ఉదయం నిద్ర లేచిన అనంతరం అలసటగా ఉన్నట్లు అనిపించినా, తరచూ మూత్ర విసర్జన చేయాల్సి వచ్చిన నిర్లక్ష్యం చేయవద్దని సూచిస్తున్నారు. వీటితో పాటు గొంతు ఎండిపోవడం, అకస్మాత్తుగా ఆకలి పెరగడం లేదా తగ్గడం డయాబెటిస్ లక్షణాలు కావచ్చునని పేర్కొన్నారు. వీటిని ఏ మాత్రం నిర్లక్ష్యం చేయవద్దని తెలియజేస్తున్నారు. ఒకవేళ ఇలాంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్య పరీక్షలు చేయించుకోవాలని, అనంతరం దానికి తగినట్లుగా వైద్యులను సంప్రదించి చికిత్స పొందాలని సూచిస్తున్నారు.

**మధుమేహాన్ని ఎలా నివారించాలి :** ఒకవేళ డయాబెటిస్ వచ్చినా రోజూ కనీసం అరగంట పాటు వ్యాయామం చేయడం వల్ల ఈ సమస్యను అదుపులో ఉంచుకోవచ్చనని డాక్టర్ అజిత్ జైన్ పేర్కొంటున్నారు. దీంతో పాటు రోజూ గంటపాటు ఉదయం లేదా సాయంత్రం వాకింగ్ చేయాలని సూచిస్తున్నారు. అంతే కాకుండా మీరు తీసుకునే ఆహారంలో చక్కెర, ఉప్పు మొత్తాన్ని తగినపాళ్లలో ఉండేలా చూసుకోవాలని, ప్రతిరోజు కనీసం 8 గంటలు ప్రశాంతంగా నిద్రపోవాలని చెబుతున్నారు. అలాగే ఫాస్ట్ఫుడ్, సాఫ్ట్ డ్రింక్స్ ,స్వీట్లు లాంటి వాటికి ఎంత దూరంగా ఉండే అంత మంచిదని డాక్టర్ అజిత్ జైన్ సూచించారు.

> టైప్-1 డయాబెటిస్ జన్యుపరమైన కారణాల వల్ల. టైప్-2 డయాబెటిస్ సరైన ఆహారపు అలవాట్లు పాటించకపోవడం వల్ల వస్తుంది. గతంలో 50 సంవత్సరాల తరవాత టైప్-2 డయాబెటిస్ వచ్చేది కానీ. ప్రస్తుతం 25 నుంచి 35 సంవత్సరాల మధ్య వయస్సు వారు కూడా దీని బారిన పడుతున్నారు. ఆహారపు అలవాట్లు, జీవనశైలిలో మార్పులు డయాబెటిస్ సమస్యకు ప్రధాన కారణం.
>
> **బి.డాక్టర్ అజిత్ జైన్,**
> రాజీవ్ గాంధీ హాస్పిటల్ అసోసియేట్ ప్రొఫెసర్, ఢిల్లీ

# శ్రీ పరాభవ నామ సంవత్సర పంచాంగము

## (భారత ప్రభుత్వ సమ్మత దృగ్గణిత పంచాంగము) అయనాంశలు : 22-55-12



ఆలింగదేవీం హరితాంగ యష్టిం పరస్పరాశ్లిష్టకటిప్రదేశమ్।
సంధ్యారుణం పాశసృణీ వహంతం భయాపహం శక్తిగణేశమీడే॥
పక్వచూతఫలపుష్పమంజరీ ఇక్షుదండతిలమోదకస్సహ।
ఉద్వహన్ పరశుమస్తుతే నమః శ్రీ సమృద్ధియుత హేమపింగళః॥



ఓం జ్ఞానినామపి చేతాంసి దేవీ భగవతీ హి సా।
బలాదాకృష్య మోహాయ మహామాయా ప్రయచ్ఛతి॥
దుర్గే స్మృతా హరసిభీతిమశేషజంతోః స్వస్థైః స్మృతామతిమతీవ శుభాం దదాసి।
దారిద్ర్యదుఃఖ భయహారిణి కా త్వదన్యా సర్వోపకారకరణాయ సదార్ద్ర చిత్తా॥
సర్వమంగళ మాంగళ్యే శివే సర్వార్థసాధికే।
శరణ్యే త్ర్యంబకే గౌరి నారాయణీ నమోస్తుతే॥

### సంవత్సర ఫలం

శ్లో॥ పరాభవాబ్దే రాజానః ప్రాప్నువంతి పరాభవం।
భవంతి క్షుద్ర ధాన్యాని ప్రభూతాని సువృష్టయః॥

పరిభవ నామ సంవత్సరమందు మంచి వానలు, అపర ధాన్యములు బాగుగా పండును, ఆకలిబాధలు, ప్రజలకు, అధికారులకు, రాజకీయ నాయకులకు మధ్య వివాదములు, నాయకుల మధ్య కలహములు, అధికార వర్గానికి కీర్తి నష్టము.

ఈ సం॥మున రాజు-గురుడు, మంత్రి-కుజుడు, సేనాధిపతి -చంద్రుడు, సస్యాధిపతి-గురుడు, ధాన్యాధిపతి-బుధుడు, అర్ఘాధిపతి-చంద్రుడు, మేఘాధిపతి-చంద్రుడు, రసాధిపతి-శని, నీరసాధిపతి-గురుడు. ఈ విధ ముగా (9) నవనాయకులందు 7 ఆధిపత్యములు శుభులకు, 30 ఆధిపత్యములలో 16 ఆధిపత్యములు శుభులకు వచ్చినవి. సర్వసస్య సాముదాయకమగు 16 వీసములందు 12 వీసముల పంట ఫలించును. ధరలు అదుపులో ఉండును. ధనధాన్య సంపదలు కలుగును. పశుపాలకుడు శ్రీకృష్ణుడు.

### వ్యవహార నిరూపణం

అస్మిన్దేశే లోక వ్యవహరితః చాంద్రమానవశాదయః పరాభవనామ సంవత్సరః భార్హస్పత్యమానేన గురూదయవశాత్ పుష్యాబ్ధః అని వ్యవహరించబడును. ప్రభవాది 60వది సంవత్సరములలో 40వది పరాభవనామ సంవత్సరము. 1 యుగమునకు 5 సంవత్సరములు చొప్పున 12 యుగాలుగా విభజించిరి.శ్రీ పరాభవ నామ సంవత్సరము 8వ విష్ణుదేవతాక యుగము.దానిలో 5వది యగును .

# శ్రీ పరాభవ నామ సం॥రములో పండుగలు

**చైత్ర మాసము**

**మార్చి**

19 ఉగాది,
సంవత్సరాది,
ఉదక దానము,
చలివేంద్రములు
20 చంద్ర దర్శనం
21 ఆందోళినీవ్రతం,
సౌభాగ్య గౌరీవ్రతం,
డోలోత్సవం
22 గణేశదమనపూజ,
24 స్కందషష్టి
26 అశోకాష్టమి,
భవానీ జయంతి
27 శ్రీరామ నవమి
28 ధర్మరాజ దశమి
29 కామద ఏకాదశి
30 వామన ద్వాదశి
30 అనంగ త్రయోదశి

**ఏప్రియల్**

1 చైత్ర(మదన)పూర్ణిమ
5 సంకటహర చతుర్థి
7 మత్స్య జయంతి
9 భానుసప్తమి
13 వరూధినీ ఏకాదశి
14 వరాహ జయంతి
16 మాసశివరాత్రి

**వైశాఖ మాసము**

18 చంద్రదర్శనం
19 అక్షయతృతీయ,
సింహాచలచందనోత్సవం,
పరశురామజయంతి,
20 శంకరాచార్యజయంతి
26 శ్రీ వాసవీ జయంతి
27 మోహినీఏకాదశి,
అన్నవరసత్యదేవునికల్యాణం
28 పరశురామద్వాదశి
30 నరసింహ జయంతి

**మే**

1 బుద్ధజయంతి,పూర్ణిమ,
అర్ధనారీశ్వరవ్రతం
5 సంకటహరచతుర్థివ్రతం
12 హనుమజ్జయంతి
13 అపరఏకాదశి
15 మాసశివరాత్రి
16 వటసావిత్రీవ్రతం

**అధిక జ్యేష్ఠ మాసము**

18 చంద్ర దర్శనం
26 నిర్జలేకాదశి
27 బక్రీద్

**జూన్**

4 సంకట హరచతుర్థి
7 భానుసప్తమి
8 మృగశిర కార్తె
13 మాసశివరాత్రి,

**నిజ జ్యేష్ఠ మాసము**

16 చంద్ర దర్శనం
17 రంభాతృతీయ
20 వనగౌరీవ్రతం
21 భానుసప్తమి
24 దశహరావ్రతం
25 నిర్జలేకాదశి
26రామలక్ష్మణద్వాదశి
29 జ్యేష్ఠ పూర్ణిమ
వృషభపూజా

**జూలై**

3 సంకట హరచతుర్థి
7 త్రిలోచనపూజా
10 యోగినీఏకాదశి
11 కూర్మజయంతి
12 మాసశివరాత్రి
14 వటసావిత్రివ్రతం,

**ఆషాఢ మాసము**

15 చంద్రదర్శనం
16పూరీజగన్నాథరథయాత్ర
18 స్కంద పంచమి
19 కుమారషష్ఠి
20 వివస్వతసప్తమి
23 లక్ష్మీవ్రతారంభం
25 శయన ఏకాదశి
తొలి ఏకాదశి
చాతుర్మాసారంభం
29 గోపద్మవ్రతం
వ్యాస(గురు)పూర్ణిమ
సింధూస్నానపుణ్యదినం
31 చాతుర్మాస్యద్వితీయ
అశూన్యశయనవ్రతం

**ఆగస్టు**

2 సంకష్ట హరచతుర్థి
9 స్మార్తఏకాదశి
11 మాసశివరాత్రి

**శ్రావణ మాసము**

14 చంద్ర దర్శనం
15 స్వర్ణగౌరీవ్రతం
16 నాగ చతుర్థి
17నాగపంచమి,
గరుడపంచమి
18 సూర్యషష్ఠీవ్రతం
కల్కిజయంతి
21 వరలక్ష్మీవ్రతం
23 పుత్రదఏకాదశి
24 దామోదర ద్వాదశి
28 శ్రావణ పూర్ణిమ
హయగ్రీవావతారం
ఉపాకర్మ,రక్షాబంధన్
31 సంకటహరచతుర్థి

**సెప్టెంబరు**

3 శీతలావ్రతం,
4 కృష్ణాష్టమి
7 అజఏకాదశి
9 మాసశివరాత్రి

**భాద్రపద మాసము**

12 చంద్రదర్శనం
13 వరాహజయంతి
14 షోడశోమావ్రతం
14 వినాయక చవితి
16 ఋషిపంచమి
17 పాపహర షష్టి
18 అముక్తాభరణ సప్తమి
19 దూర్వాష్టమివ్రతం
20 నంద నవమి
21 క్షీరవ్రతారంభం,
గజలక్ష్మీవ్రతం
22పరివర్తన ఏకాదశి
23 వామనజయంతి
25 అనంతపద్మనాభవ్రతం
26 ఉమామహేశ్వరవ్రతం
27 మహాలయారంభం
28 బృహత్యుమావ్రతం
29 సంకటహరచతుర్థి
30 భరణీమహాలయం

**అక్టోబరు**

1చంద్రషష్ఠీవ్రతం
కపిలషష్ఠి
3 మధ్యాష్టమి,రుద్రాష్టమి
7 యతీనాంమహాలయం
8 గజచ్ఛాయా
9 విషశస్త్రాదిహత
మహాలయం
మాసశివరాత్రి
10 పెత్రఅమావాస్య

**ఆశ్వయుజ మాసము**

11 శరన్నవరాత్రి,
12 చంద్ర దర్శనం
ప్రీతిద్వితీయ
13 స్తనవృద్ధిగౌరీవ్రతం
15 ఉపాంగలలితావ్రతం
16 మూలపూజ
18 కాళికాష్టమి
దుర్గాష్టమి,
19 మహర్నవమి
20 విజయదశమి
22 పాశాంకుశఏకాదశి
23 పద్మనాభద్వాదశి
25 కౌముదీపూజ,పూర్ణిమ
దానఫలవ్రతం
వాల్మీకి జయంతి
28 అట్లతదియ
చంద్రోదయగౌరీవ్రతం
29 సంకటహరచతుర్థి

**నవంబరు**

5 రమాఏకాదశి
7 ధనత్రయోదశి
8 నరక చతుర్దశి,
8 యమతర్పణం
కేదారవ్రతం
దీపావళిఅమావాస్య

**కార్తీక మాసము**

10 బలిపాడ్యమి
11చంద్రదర్శనం,యమపూజ
ధన్వంతరిద్వితీయ
12 త్రిలోచనగౌరీపూజ
13 నాగులచవితి
14 నాగపంచమి
15 అగ్నిపూజనం
17గోష్టాష్టమీవ్రతం
18అక్షయనవమీవ్రతం
20 బోధన ఏకాదశి
21 యోగీశ్వరద్వాదశి
క్షీరాబ్దిద్వాదశి
చాతుర్మాసంపూర్తి
23 వైకుంఠచతుర్దశి
24 తులసీవ్రతోద్యాపనం
జ్వాలాతోరణం
పూర్ణిమ
27 సంకటహరచతుర్థి

**డిసెంబరు**

4 ఉత్థానఏకాదశి
6యమప్రీతిదీపదానం
7 మాసశివరాత్రి

**మార్గశిర మాసము**

10 చంద్ర దర్శనం
15 సుబ్రహ్మణ్యషష్టి
16 మిత్రసప్తమి
19 గీతాజయంతి
20 పుత్రద ఏకాదశి
ముక్కోటి ఏకాదశి
21 మత్స్యద్వాదశి
22 హనుమద్వ్రతం
పాషాణచతుర్దశి
23 చంద్రపూజా
26 పరశురామ
జయంతి
26 సంకట హరచతుర్థి
31 త్రిస్పోష్టకాలు

**జనవరి - 2027**

3 సఫల ఏకాదశి
6 మాసశివరాత్రి,

**పుష్య మాసము**

9 చంద్రదర్శనం
14 భోగి,పూర్ణిమ
15 సంక్రాంతి
16 కనుమ
17 ముక్కనుమ
19 స్మార్త
ముక్కోటి ఏకాదశి
25 సంకట హరచతుర్థి
28 తిస్పోష్టకాలు

**ఫిబ్రవరి**

4 మాసశివరాత్రి
6 చొల్లంగి అమావాస్య

**మాఘ మాసము**

7 మాఘస్నానం,
చంద్రదర్శనం
8 వాసవీమాత
ఆత్మార్పణదినోత్సవం
10 తిలచతుర్థి,
కుందచతుర్థి
11 మదనపంచమి
14 రథసప్తమి,
సూర్యచంద్రవ్రతం

14 భీష్మాష్టమి,బుధాష్టమి
భీష్మతర్పణం,
17 జయఏకాదశి
భీష్మఏకాదశి
18 భీష్మద్వాదశి
20 సింధుస్నానపుణ్యదినం
మహామాఘి
24 సంకట హరచతుర్థి
27 త్రిస్రోష్టకాలు

**మార్చి**

6 మాసశివరాత్రి
మహాశివరాత్రి

**ఫాల్గున మాసము**

9 చంద్రదర్శనం
12 Xæ÷Ôå£ã] Æ
18 neT @±<Š
19 q d¾Ä<'ÇŠ
20 ¿±eT<Šq+
21 VA [ ¿± M] èT
25 d¥¿£ VÅsÁÔã] Æ
29 ¿Üqk bÜ¿A T

**ఏప్రియల్**

2 పాపమోచనఏకాదశి
5 మాసశివరాత్రి
6 అమావాస్య

### శ్రీ పరాభవలో సూర్యసంక్రమణాలు

| | | | |
|---|---|---|---|
| మేష | 14-4-2026 | ఉ | 9.30 |
| వృషభ | 15-5-2026 | ఉ | 6.19 |
| మిధున | 15-6-2026 | మ | 12.50 |
| కర్కాటక | 16-7-2026 | రా | 11.36 |
| సింహ | 17-8-2026 | ఉ | 7.56 |
| కన్య | 17-9-2026 | ఉ | 7.50 |
| తుల | 17-10-2026 | రా | 7.49 |
| వృశ్చిక | 16-11-2026 | రా | 7.41 |
| ధనుస్సు | 16-12-2026 | ఉ | 10.23 |
| మకర | 14-1-2027 | రా | 9.09 |
| కుంభ | 13-2-2027 | ఉ | 10.07 |
| మీన | 15-3-2027 | ఉ | 6.58 |

## తెలుగు రాష్ట్రాలు మరియు భారత దేశ సౌభాగ్యములు

| | | | |
|---|---|---|---|
| ర చం శ శు ల | | | గు |
| కు రా బు | వర్ష లగ్న | | |
| | | | కే |
| | | | |

**ది19-03-2026 ఉ 6.52**

చైత్రశుద్ధపాడ్యమి ప్రారంభము. మీన లగ్నమందు ప్రవేశించినది. లగ్నంలో రవి, చంద్ర, శుక్రుడు, శని, లగ్నాది 4వ స్థానమునమందు గురుడు, 6వ స్థానమున కేతువు, 7వ స్థానమున శని, 12వ స్థానమున రాహువు, బుధుడు, కుజుడు, సంచరించు చున్నారు.

| | | | |
|---|---|---|---|
| బు కు శ | ర శు | ల | గు |
| రా చం | జగల్లగ్న కుండలి | | |
| | | | కే |
| | | | |

**ది14-04-2026 ఉ 6.32**

చైత్రమాసమున రవి మేషరాశి ప్రవేశము వృషభ లగ్న మందు జరిగినది. లగ్నది 2వ స్థానమున గురుడు, 4వ స్థానమున కేతువు,10వ స్థానమున రాహువు, చంద్రుడు, 11వ స్థానమున కుజుడు, శని, బుధుడు, 12వ స్థానమున రవి, శుక్రుడు సంచరించుచున్నారు.

**19.3.2026 నుండి జూన్30 వరకు :** గత సంవత్సరం కంటే రాష్ట్ర, కేంద్రములు సుభిక్షముగా యుండును. తెలుగు రాష్ట్రాలలో కొన్ని ఒడిదుడుకులు వచ్చిననూ మంత్రులు అధికారులు ప్రభుత్వమును జాగ్రత్తగా నడిపించెదరు. నిరుద్యోగులకు చాలా వరకు ఉద్యోగములు వచ్చును. విద్యార్థులు విద్యా విషయములో ప్రభుత్వాన్ని ప్రశంశిస్తారు . ప్రతిపక్షంవారు విపక్షము వారిపై బురద చల్లును. ఒక పెద్ద సంస్థ యందు పెద్ద అగ్ని ప్రమాదము జరుగును. కేంద్ర రాష్ట్రాలలో మంత్రులకు పరస్పర విభేదములున్ననూ ముందుకు సాగుదురు. సరికొత్త మెడిసిన్ విదేశములలో ఉత్పత్తి జరిగి ప్రజలకు ఉపయుక్తమగును. స్పేస్లో సక్సెస్ పరిణామాలు . గ్యాస్,పెట్రోలు,బంగారం,భూమి ధరలు పెరుగును. టెన్నిస్,క్రికెట్ భారత్లో మంచి దూకుడుగా ఉండును. సరికొత్త వైరస్ వచ్చిననూ ప్రజలకు ఇబ్బందులుండవు. ఋతుపవనాలు ఆలస్యమగును. కామరాక్షసుల వల్ల స్త్రీలు ఇబ్బందిపడతారు. షేర్స్ మార్కెట్టు బావుండును.

**జూలై1,2026 నుండి సెప్టెంబరు30వరకు:** రాజకీయ నాయకులు పార్టీ మార్పులు . సరికొత్త టెక్నాలజీలో అభివృద్ధి. బాంబు దాడులు. ముఖ్యవ్యక్తి గండకాలం,ఆరోగ్యశాఖలో అపశృతి. విదేశీపెట్టుబడులు అధికం. దేశ రాష్ట్ర పాలకులలో విభేదములుండును. తుపాను (లేక) అల్పపీడనం వంటి విపత్తులతో ప్రజలు ఇబ్బందులు పడుదురు. నావికా రంగంవారు కొత్త టెక్నాలజీతో అభివృద్ధి, జలాశయములలో నీరు పుష్కలముగా ఉండును. విదేశీవిమానములకు ప్రమాదము. ఆర్థికశాఖలో ఇబ్బందులు, దేశపరిసర ప్రాంతములో భారీ భూకంపములు. రక్షణ శాఖ చాల సమర్థవంతముగా నడుచును. నిత్యావసర వస్తువులు ధరలు పెరుగును. దేశ సరిహద్దులలో యుద్ధవాతావరణం. సినీరంగం మందకొడిగా యుండును. ఓఎన్జీసీలో ప్రేలుడు మతపరమైన సమస్యలు అధికమగును. సాఫ్ట్వేర్ మందగమనం. గతములోనిలచిన పరిశ్రమలు ప్రభుత్వం పూర్తి చేస్తుంది. విద్యుత్ ఖరీదు తారాస్థాయికి పోవును. చిన్న పెద్ద పరిశ్రమలు అధికమగుతాయి, షేర్స్ మార్కెట్టు మందగమనము.

**అక్టోబరు12026 నుండి డిసెంబరు31 వరకు:** పుణ్యక్షేత్రాలలో అపశృతులు, స్త్రీలపై దాడులు, క్రీడారంగం మంచి అభివృద్ధి, భారత్కు మంచి పేరు లభించును. ఫైనాన్స్ కంపెనీలు మూత పడును. ఉత్తరాఖండ్లో అధిక వరదలు వల్ల ప్రజానష్టం తోకచుక్క నేలరాలును. రోబోట్రిక్స్ అధికమగును. విమాన,బస్సు,రైలు ప్రమాదములు జరుగును. పొరుగు దేశములవారు భారత్పై సమస్యల వలయం వేస్తారు. మరలా నక్సల్స్ విజృంభణ. పెద్ద బ్యాంక్లో కుంభకోణం, అధిక మంచువల్ల ప్రమాదం. తుఫాన్ భూమి కంపములు వల్ల అధిక నష్టం. కొత్త పథకాలతో ప్రజలకు ఊరట. నీటిమట్టం నిండుకుండలా ఉండును. కొండచరియలు విరిగి ప్రజానష్టం, ప్రభుత్వములు ఆర్థిక సమస్యలతో ఇబ్బందులుండును. స్త్రీలకు పెద్ద పదవులుండును. సినీరంగంలో పెద్దవారికి అనారోగ్యం. యూరప్ కంట్రీ ఓడ నీట మునుగును. అయోధ్య సమస్య మళ్లీ చెలరేగును. టాటా కంపెనీల వంటి పెద్ద కంపెనీలు అవార్డులు అందుకొంటారు. ముంబాయి ఢిల్లీ ఎక్స్ప్రెస్లో అగ్నిజ్వాలలు చిన్నారుల కిడ్నాప్లు బయట పడును. షేర్స్ బావుండును.

**జనవరి1 2027 నుండి ఏప్రిల్7 వరకు:** సాఫ్ట్వేర్లో కొత్తమార్పులు, మాదక ద్రవ్యాలు. మార్కెట్టులో విచ్చలవిడిగా ఉండును. ప్రభుత్వ పథకములు ప్రజలకు చేరువగును. మంచి నాయకునకు గండకాలం. స్త్రీలకు మంచి ప్రాధాన్యత. పేరుగాంచిన వ్యక్తికి గండకాలం. నాసా ఉపగ్రహం మటుమాయం.రికార్డు స్థాయిలో కులాంతర వివాహములు. పెద్దసంస్థవారు కొత్త వాహనం విడుదల

చేయుదురు. కొత్త గణితం వల్ల విద్యార్థులకు ఇబ్బందులు, అంతుచిక్కని రోగములవల్ల సైంటిస్టులకు పెద్ద సమస్య. గ్యాస్ ధర తగ్గును. పెట్రోల్ పెరుగును. టి.వి. చానల్ ఒకటి మటుమాయం. ఆకలిచావులు, ఆత్మహత్యలు పెరుగును. ప్రముఖులు, కుంభకోణములలో చిక్కుకొందురు. ప్రభుత్వ వైద్య సేవల వల్ల, ప్రజలకు ఊరట. విదేశీ డాలర్ రేటు పెరుగును. రెవెన్యూ శాఖలో అపశృతి, కొత్త పదకాలతో దేశ రాష్ట్ర ప్రజలు సంతోష వెల్లువ. విద్యుత్ ధర పెరుగును. హస్తినలో మంత్రివర్గ పోరు. సినీపరిశ్రమ ప్రముఖులపై వదంతులు, పెద్ద ఎత్తున అధికార బదిలీలు ప్రవేటు వైద్యాలయంలో పెద్ద కుంభకోణం. అన్నిరకముల వాహనముల చార్జీలు పెరుగును. రాజకీయ సమీకరణములు తలక్రిందులగుతాయి. అశ్లీలకరమైన విషయాలు వెలుగులోకి వచ్చును. కొన్ని రాష్ట్రాలలో హింసాకాండలు. షేర్స్ మందకోడి.

## రాజాది నవ నాయకులు

### రాజు - గురుడు

ద్విజాతయ:కర్మ రతాస్సధర్మా స్సన్మార్గగా నీతివిధో నరేంద్రా:। సుభిక్షమారోగ్య సుఖం ప్రజానాం సువృష్టిరబ్ధాధి పతౌ సురేజ్యే ॥

గురుడు రాజైనందువలన బ్రాహ్మణులకు మంచి కార్యక్రమములు చేస్తూ ధర్మపరులుగా ఉందురు. రాజులు నీతి నియమాలతో ఉంటారు. మంచి పంటలు పండి ప్రజలు క్షేమంగాను, ఆరోగ్యంగాను ఉంటారు.

### మంత్రి - కుజుడు

పురగ్రామ వనాదీని దహ్యంతే వహ్నినాభృశం। మందవృష్టి ర్భవేద్యుద్ధం మంత్రీస్యా ద్భూమి నందన: ॥

కుజుడు మంత్రియైనందువలన పట్టణ, గ్రామ, అటవీ ప్రాంతములయందు అగ్ని ప్రమాదాలు, తక్కువ వానలు, దేశాల మధ్య యుద్ధ వాతావరణం.

### సేనాధిపతి - చంద్రుడు

అతివర్ష మతీవార్ఘ మరోగా స్సుఖినో జనా:। బహు క్షీర ప్రదాగావశ్చంద్రే సేనాధిపే సతి ॥

చంద్రుడు సేనాధిపతి అయినందువలన ఎక్కువ వానలు ఎక్కువ ధరలు ఉంటాయి. ప్రజారోగ్యము, సుఖము. గోవులు సంవృద్ధిగా పాలు ఇస్తాయి.

### సస్యాధిపతి - గురుడు

యవ గోధుమా చణకా: ఫలితాశ్చ భవంతిహి। పీత ధాత్రీచ ఫలితా గురౌ సస్యాధిపే సతి ॥

గురుడు సస్యాధిపతి అయినందువలన యవలు, గోధుమలు, శెనగలు బాగుగా పండుతాయి. పసుపురంగు నేల చక్కగా ఫలించును.

### ధాన్యాధిపతి - బుధుడు

మధ్య వృష్టి ర్మంద సస్యం మేఘవాతేని పీడితా: । త్రాస స్సర్వ నృపాణాంచ బుధే ధాన్యాధిపే సతి ॥

బుధుడు ధాన్యాధిపతి అయినందువలన మధ్యవృష్టి, పంటలు మధ్యమముగా పండును, వాయుపీడిత మేఘములు ఏర్పడును. దేశాధిపతులు బయభ్రాంతులకు లోనగుతారు.

### అర్ఘాధిపతి - చంద్రుడు

సువృష్టి సర్వ సస్యానా మభివృద్ధిశ్చ జాయతే । మహతీచార్ఘ వృద్ధిస్స్యా చ్చంద్రే చార్ఘాధిపే సతి॥

చంద్రుడు అర్ఘాధిపతి అయినందువలన అన్ని పంటలు సంవృద్ధిగా పండును. అన్ని వస్తువుల ధరలు పెరుగుతాయి.

### మేఘాధిపతి - చంద్రుడు

సువృష్టి స్సర్వ దేశానాం ఫలితా ధాన్య జాతయ:। బహు క్షీరప్రదా గావ: చంద్రే మేఘాధిపే సతి ॥

చంద్రుడు మేఘాధిపతి అయినందువలన దేశంలో అనేక రకాల ధాన్యాలు చక్కగా పండుతాయి. పశువులు చక్కగా పాలు ఇస్తాయి.

### రసాధిపతి - శని

ఘృత తైల గుడ క్షౌద్రా: యేచాన్యే రస జాతయ:। శూన్యార్ఘం యాంతితే సర్వే శనౌయది రసాధిపే॥

శని రసాధిపతి అయినందువలన నెయ్యి, నూనె, బెల్లం, తేనె మెదలగు రసజాతి వస్తువులకు ధరలు తగ్గును.

### నీరసాధిపతి - గురుడు

పూగీ ఫలాన్యఖిల రత్న సువర్ణధాన్యకార్పాస చర్మ కుసుమాని చందనంచ । వృద్ధిం యయుర్ద్విజగణా సుఖినోభవంతి భూవహౌచనీరసనవతౌ సురరాజమాజ్యే॥

గురుడు నీరసాధిపతి అయినందువలన రత్నములు, బంగారం, ధాన్యం, పువ్వులు, పత్తి, తోళ్ళు, గంధాదులకు సంవృద్ధి. బ్రాహ్మణులకు సుఖ సంతోషాలు.

## పురోహితాది ఉపనాయకులు

| | | |
|---|---|---|
| 1. పురోహితుడు - శుక్రుడు | 8. అశ్వాధిపతి - కుజుడు | 15. రత్నాధిపతి - చంద్రుడు |
| 2. పరీక్షకుడు - గురుడు | 9. గజాధిపతి - శుక్రుడు | 16. వృక్షాధిపతి - బుధుడు |
| 3. గణకుడు - శని | 10. పశూనామధిపతి - చంద్రుడు | 17. జంగమాధిపతి - గురుడు |
| 4. గ్రామపాలకుడు - చంద్రుడు | 11. దేవాధిపతి - గురుడు | 18. సర్పాధిపతి - శని |
| 5. దైవజ్ఞుడు - చంద్రుడు | 12. నరాధిపతి - చంద్రుడు | 19. మృగాధిపతి - చంద్రుడు |
| 6. రాష్ట్రాధిపతి - గురుడు | 13. గ్రామాధిపతి - గురుడు | 20. శుభాధిపతి - గురుడు |
| 7. సర్వ దేశోద్యోగపతి - కుజుడు | 14. వస్త్రాధిపతి - శని | 21. స్త్రీణామాధిపతి - చంద్రుడు |

**రాజాది నవనాయకులు : శుభులు :7 పాపులు :2, పురోహితాది నాయకులు : శుభులు :23 , పాపులు :7**

**మొత్తం : శుభులు : 30, పాపులు : 9**

## కాలనామ మేఘము

**మేరో: పశ్చిమ దిగ్భాగే మేఘోత్పత్తి: ।పశ్చిమ దిక్కున మేఘములు పుట్టును.**

ఈ సంవత్సరమున కాల నామక మేఘము వచ్చుటచే అనావృష్టి, నీళ్ళు లేక ఇబ్బంది, పశు మేత కొరత, రాజకీయ వివాదములు, పశునష్టము కలుగును.

## పశుపాలకాది నిర్ణయము

**పశుపాలకుడు - : శ్రీ కృష్ణుడు**

**పశువృద్ధి సుభిక్షంచ బహు సస్యార్థ సంపద: । సంపూర్ణ తృణ వృష్టిశ్చ శ్రీకృష్ణే పశు నాయకే ॥**

పశుపాలకుడు- శ్రీ కృష్ణుడైనందువలన సువృష్టి, పశువృద్ధి పశువులకు గడ్డి నీరు బాగుగా లభించును. పాడి పంటల సమృద్ధి, ధరలు సరసముగా ఉండును. ప్రజలు ధనధాన్య సంపత్తిచే సుఖింతురు.

**గోష్ఠప్రాపకుడు - గోష్ఠబహిష్కర్త : శ్రీ కృష్ణుడు**

**బహు క్షీరప్రదా గావ స్సర్వే సస్య వ్యాధి వివర్జితా: । గోష్ఠాగార ప్రాపకే శ్రీకృష్ణే సస్య వివృద్ధయ: ॥**

గోష్ఠప్రాపకుడు - బహిష్కర్త - శ్రీ కృష్ణుడైనందువలన గోవులు చక్కగా పాలిచ్చును. పాడి పంటల సంవృద్ధి కలుగును. సమస్త ప్రాణకోటి రోగ వర్జితులై సుఖింతురు. ధరలు సరసముగా ఉండును.

## ఆర్ద్ర ప్రవేశ ఫలము

**ఈ సంవత్సరమున నిజ జ్యేష్ఠ శుద్ధ అష్టమి అనగా 22-6-2026 వ తేది మ 12.25ని॥లకు సూర్యుడు ఆరుద్ర నక్షత్రమునందు ప్రవేశము జరుగుచున్నది.**

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| తిధి | అష్టమి | అల్పవృష్టి | యోగం | వరీయాన్ | వర్షలేమి | లగ్నం | కన్య | శుభము |
| వారం | సోమ | సుభిక్షం | కరణము | బవ | సుఖము | మండలము | 3 | వర్షలేమి |
| నక్షత్రం | ఉత్తర | సువృష్టి | కాలము | పగలు | పంటలు వృద్ధి | | | |

## గ్రహణాలు

శ్రీ పరాభవ నామ సంవత్సరంలో భారతదేశంలో కనిపించు గ్రహణములు లేవు.

## వర్షప్రమాణము

**షష్టీయోజన విస్తీర్ణం,శతయోజనమున్నతం ।ఆఢకస్య ప్రమాణంతు దేవమానేనగణ్యతే ।దశాబ్ధౌ షట్పర్వతేషు,చతుర్భాగాస్తు భూతలే॥**

10 భాగములు సముద్రమునందు, 6 భాగములు పర్వతములయందు, 4 భాగములు భూమియందు వర్షముపడును. కావున వర్షములు తక్కువగానే యుండును.

## మౌఢ్యములు

**శుక్రమూఢమి : ది.15-10-2026 నుండి 28-10-2026 వరకు**

**గురుమూఢమి : ది.17-07-2026 నుండి 11-08-2026 వరకు**

## కర్తరి

ది 4.5.2026 మ3.35 ని॥లకు రవి భరణీ నక్షత్రం 3 వ పాదం లోనికి ప్రవేశించును.గాన చిన్న(డొల్లు) కర్తరి ప్రారంభం. తిరిగి 11.5.2026 రా7.33 ని॥లకు కృత్తిక నక్షత్రంలోనికి ప్రవేశించు నున్నందు వలన పెద్ద కర్తరి ప్రారంభమగును. ది 28.5.2026 రోహిణీ నక్షత్రం లోనికి ప్రవేశించును. ఇక్కడితో కర్తరి పూర్తిఅగును.

## ధరలు - వరలు

వివిధ వస్తువుల ధరలు హెచ్చు తగ్గులు ఈ విధముగా ఉన్నవి. ఇవి కేవలం సూచనప్రాయం మాత్రమే.కారణం ప్రస్తుతము ఎక్కడ చూసినా అన్యాయం,అవినీతి ఎక్కువగా ఉన్నాయి.అసలు ధరలు ఎంతంత పెరుగుతున్నాయో లేదో మనమే ఆలోచించుకోవాలి. అందుకోసం ముఖ్యమైన కొన్ని వస్తువులు శాస్త్ర ప్రకారం,వర్తమాన మార్కెట్ విలువలకు సమతూకంగా ఇవ్వడం జరుగుతోంది.ఇందులోధర పెరుగుతుందా, తగ్గుతుందా అనేదే విషయం.

శనగలు, బంగారము,పూజాద్రవ్యములు, గోధుమలు, నూనె, ఎర్రధాన్యం, దుంప, చింతపండు, పసుపు, వెండి, ఫ్యాన్సీ, ఉల్లి, సిమెంట్, ఇనుము, లెదర్, పశువులు, నిత్యావసర వస్తువులు, పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు పెరుగును.

ధాన్యములు, మిర్చి, కొబ్బరి, వస్త్రములు, కంప్యూటర్, విలాసవస్తువులు,పొగాకు ధరలు సమానముగా ఉండును.

## నక్షత్రరీత్యా సంవత్సర ఫలం

| | | | | | |
|---|---|---|---|---|---|
| అశ్విని | - పుష్యమి | - స్వాతి | - అభిజిత్ | - | మనస్థాపం |
| భరణి | - ఆశ్రేష | - విశాఖ | - శ్రవణం | - | రాజపూజ్యం |
| కృత్తిక | - మఖ | - అనూరాధ | - ధనిష్ఠ | - | యుద్ధభయం |
| రోహిణి | - పుబ్బ | - జ్యేష్ఠ | - శతభిషం | - | అలంకారప్రాప్తి |
| మృగశిర | - ఉత్తర | - మూల | - పూర్వాభాద్ర | - | రోగభయము |
| ఆరుద్ర | - హస్త | - పూర్వాషాఢ | - ఉత్తరాభాద్ర | - | ఆయుర్వృద్ధి |
| పునర్వసు | - చిత్త | - ఉత్తరాషాఢ | - రేవతి | - | అర్ధలాభము |

ఆదాయం-11



### మేష రాశి

రాజపూజ్యం-2

వ్యయం-5

అశ్విని 1,2,3,4, భరణి 1,2,3,4, కృత్తిక 1

అవమానం-4

మిశ్రమ ఫలితాలు ఉన్నప్పటికీ, జూన్ తర్వాత ఆటంకాలు తొలగుతాయి. ఖర్చులు పెరిగి, మానసిక ఒత్తిడి ఎదురయ్యే అవకాశం ఉంది.వృత్తి,ఉద్యోగాల్లో పని ఒత్తిడి అధికంగా ఉన్నా, మీ కష్టానికి తగిన గుర్తింపు మరియు పదోన్నతులు ఆలస్యంగానైనా లభిస్తాయి.వ్యాపారస్తులు భాగస్వాములతో జాగ్రత్తగా ఉండాలి, కొత్త పెట్టుబడుల విషయంలో అనుభవజ్ఞుల సలహాలు తీసుకోవడం శ్రేయస్కరం. విద్యార్థులకు ఏకాగ్రత అవసరం, పోటీ పరీక్షల్లో విజయం సాధించడానికి గతంలో కంటే ఎక్కువ శ్రమపడాల్సి ఉంటుంది.ఆరోగ్య విషయాలలో అశ్రద్ధ పనికిరాదు, ముఖ్యంగా కంటి సమస్యలు లేదా పాదాల నొప్పుల పట్ల అప్రమత్తంగా ఉండాలి.విదేశీ యత్నాలు చేసే వారికి అత్యంత అనుకూలం.

ఆదాయం-5



### వృషభ రాశి

రాజపూజ్యం-5

వ్యయం-14

కృత్తిక 2,3,4, రోహిణి 1,2,3,4, మృగశిర 1,2

అవమానం-4

ఈ ఏడాది రాజయోగం పట్టనుంది.చేపట్టిన ప్రతి పనిలో విజయం సాధిస్తారు.వృత్తి, ఉద్యోగాల్లో మీ ప్రతిభకు తగిన గుర్తింపు లభిస్తుంది, పదోన్నతులు, జీతాల పెంపునకు బలమైన అవకాశాలు ఉన్నాయి. ఆకస్మిక ధనలాభం మరియు పాత బాకీలు వసూలు అయ్యే సూచనలు మెండుగా ఉన్నాయి. వ్యాపారస్తులకు కొత్త వ్యాపారాలు ప్రారంభించడానికి మరియు విస్తరణకు ఇదిఅత్యంత అనుకూల సమయం. జూన్ తర్వాత ఇంట్లో శుభకార్యాలు నిశ్చయమయ్యే అవకాశం ఉంది. విద్యార్థులు పోటీ పరీక్షల్లో అద్భుతమైన ప్రతిభ కనబరుస్తారు, విదేశాలకు వెళ్లే మార్గం సుగమం అవుతుంది.స్థిరాస్తి సంబంధిత వ్యవహారాలు లాభిస్తాయి, కుటుంబ సభ్యులతో సఖ్యత పెరుగుతుంది మరియు సమాజంలో మీ గౌరవ మర్యాదలు రెట్టింపు అవుతాయి. ఆరోగ్య పరంగా ఎటువంటి పెద్ద సమస్యలు ఉండవు.

ఆదాయం-8



### మిధున రాశి

రాజపూజ్యం-1

వ్యయం-11

మృగశిర 3,4, ఆరుద్ర 1,2,3,4, పునర్వసు 1,2,3

అవమానం-7

ఈ ఏడాది వృత్తి పరంగా భారీ మార్పులు, కొత్త బాధ్యతలు వచ్చే అవకాశం ఉంది.ఉద్యోగస్తులకు పని ఒత్తిడి పెరిగినప్పటికీ, మీ నిర్ణయ సామర్థ్యం వల్ల కష్టమైన పనులను కూడా విజయవంతంగా పూర్తి చేసి ప్రశంసలు పొందుతారు.ఆర్థికంగా ఆదాయం నిలకడగా ఉంటుంది, అనవసర ప్రయాణాలు, ఖర్చుల విషయంలో అప్రమత్తంగా ఉండాలి.వ్యాపారస్తులకు ఈ ఏడాది మిశ్రమంగా ఉంటుంది పెట్టుబడులు పెట్టేటప్పుడు తొందరపాటు పనికిరాదు.జూన్ తర్వాత కుటుంబంలో ఉన్న మనస్పర్థలు తొలగి, ప్రశాంతమైన వాతావరణం నెలకొంటుంది.సాంకేతిక మరియు కళా రంగాల విద్యార్థులు అద్భుతమైన ఫలితాలు సాధిస్తారు.సంతాన ప్రయత్నాలు చేసే వారికి ఈ ఏడాది అనుకూలంగా ఉంది రాజకీయ రంగంలో ఉన్న వారికి కీర్తి పెరుగుతుంది. ఆరోగ్య విషయాలలో ఒత్తిడి వల్ల వచ్చే చిన్నపాటి ఇబ్బందులు.

ఆదాయం-2 రాజపూజ్యం-4



## కర్కాటక రాశి

వ్యయం-11 పునర్వసు 4, పుష్యమి 1,2,3,4,ఆశ్రేష 1,2,3,4 అవమానం-7

ఈ ఏడాది అద్భుతంగా ఉంది పనుల్లో ఆటంకాలు తొలగి ప్రశాంతత లభిస్తుంది.వృత్తి, ఉద్యోగాల్లో మీరు కోరుకున్న చోటికి బదిలీలు,విదేశీ అవకాశాలు లభించే సూచనలు బలంగా ఉన్నాయి.ఆర్థికంగా గొప్ప వఅద్ధి కనిపిస్తుంది. స్థిరాస్తి లాభాలు కూడా ఉంటాయి.ముఖ్యంగా ఎగుమతి-దిగుమతి వ్యాపారాలు చేసే వారికి లాభాల పంట పండుతుంది. కుటుంబంలో శుభకార్యాల సందడి ఉంటుంది. సమాజంలో మీ గౌరవ మర్యాదలు పెరుగుతాయి, విద్యార్థులకు ఇది అత్యుత్తమ కాలం పరిశోధనలు చేసే వారికి మరియు పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే వారికి తిరుగులేని విజయం లభిస్తుంది.ఆరోగ్యపరంగా గతంలో ఉన్న దీర్ఘకాలిక సమస్యల నుండి విముక్తి పొందుతారు,

ఆదాయం-5 రాజపూజ్యం-7



## సింహ రాశి

వ్యయం-5 మఖ 1,2,3,4, పుబ్బ 1,2,3,4, ఉత్తర 1 అవమానం-7

ఈ ఏడాది ఆటంకాలు మరియు మానసిక ఒత్తిడి ఎదురయ్యే అవకాశం ఉంది.వృత్తి, ఉద్యోగాల్లో అధికారులతో విభేదాలు రాకుండా చూసుకోవాలి, బాధ్యతల నిర్వహణలో అప్రమత్తంగా ఉండటం చాలా ముఖ్యం.ఆర్థికంగా ఆదాయం ఉన్నప్పటికీ, ఊహించని ఖర్చులు లేదా పాత అప్పులు తీర్చడం కోసం ధనాన్ని వెచ్చించాల్సి రావచ్చు.జూన్ తర్వాత ఆధ్యాత్మిక కార్యాలకు, శుభకార్యాలకు ధనం ఖర్చు చేస్తారు.వ్యాపారస్తులు కొత్త ఒప్పందాల విషయంలో ఆచి తూచి అడుగు వేయాలి.విద్యార్థులు చదువుపై దృష్టి కేంద్రీకరించడం కష్టమవ్వచ్చు, విజయం సాధించడానికి కఠిన శ్రమ తప్పనిసరి. ఆరోగ్య విషయాలలో ముందస్తు జాగ్రత్తలు అవసరం, ముఖ్యంగా ఉదర సంబంధిత లేదా ఎముకలకు సంబంధించిన సమస్యల పట్ల నిర్లక్ష్యం చేయవద్దు.కోర్టు వ్యవహారాలు లేదా ఆస్తి తగాదాల్లో ఉన్న వారికి ఈ ఏడాది కొంత ప్రతికూలత ఉండవచ్చు.

ఆదాయం-8 రాజపూజ్యం-3



## కన్య రాశి

వ్యయం-11 ఉత్తర 2,3,4,హస్త 1,2,3,4, చిత్త 1,2 అవమానం-3

ఈ ఏడాది భాగస్వామ్య వ్యవహారాల్లో మరియు దాంపత్య జీవితంలో కొంత ఒత్తిడి ఉండవచ్చు.జూన్ నుండి ఆర్థికంగా అద్భుతమైన వఅద్ధి మరియు ధన లాభం కలుగుతాయి.వృత్తి, ఉద్యోగాల్లో మీ కష్టానికి తగిన ప్రతిఫలం లభిస్తుంది, గతంలో నిలిచిపోయిన పదోన్నతులు పొందే అవకాశం ఉంది.కొత్తగా ఆభరణాలు లేదా స్థిరాస్తులు కొనుగోలు చేసే సూచనలు ఉన్నాయి.వ్యాపారస్తులకు లాభసాటిగా ఉంటుంది, అయితే కొత్త భాగస్వాములతో ఒప్పందాలు చేసుకునేటప్పుడు జాగ్రత్తగా పరిశీలించాలి.కుటుంబంలో శుభకార్యాలు నిశ్చయమవుతాయి.విదేశీ విద్య కోసం ప్రయత్నించే వారికి మరియు పరిశోధన రంగంలో ఉన్న వారికి ఆశించిన ఫలితాలు వస్తాయి.సామాజికంగా మీ ప్రతిష్ట పెరుగుతుంది, ముఖ్యమైన వ్యక్తుల పరిచయం వల్ల మీ భవిష్యత్తుకు మార్గం సుగమం అవుతుంది.ఆరోగ్యపరంగా చిన్నపాటి సమస్యలు ఉండవచ్చు.

ఆదాయం-5 రాజపూజ్యం-6



## తుల రాశి

వ్యయం-14 చిత్త 3,4,స్వాతి 1,2,3,4, విశాఖ 1,2,3 అవమానం-3

వృత్తి, ఉద్యోగాల్లో మీరు కోరుకున్న గుర్తింపు లభిస్తుంది, గతంలో మిమ్మల్ని ఇబ్బంది పెట్టిన పరిస్థితులు మారి అధికార యోగం పట్టే అవకాశం ఉంది.ఆర్థికంగా ఈ ఏడాది చాలా బాగుంటుంది ఆకస్మిక ధనలాభం ఉండటమే కాకుండా, పెట్టిన పెట్టుబడుల నుండి రెట్టింపు లాభాలు అందుకుంటారు.జూన్ తర్వాత ఉద్యోగ మార్పు కోసం చూస్తున్న వారికి ఉన్నతమైన అవకాశాలు లభిస్తాయి.వ్యాపారస్తులకు విస్తరణకు అనుకూలం కొత్త శాఖలు ప్రారంభించడం లేదా వ్యాపార ఒప్పందాలు కుదుర్చుకోవడంలో సఫలమవుతారు.కుటుంబంలో ప్రశాంతత నెలకొంటుంది.విద్యార్థులకు పోటీ పరీక్షల్లో తిరుగులేని విజయం లభిస్తుంది, ముఖ్యంగా సాంకేతిక మరియు మేనేజ్మెంట్ రంగాల వారికి గొప్ప అవకాశాలు వస్తాయి.సంతానం లేని వారికి సంతాన ప్రాప్తి కలుగుతుంది.ఆరోగ్యపరంగా ఎటువంటి పెద్ద ఆందోళనలు లేవు.

ఆదాయం-11 రాజపూజ్యం-2




## వృశ్చిక రాశి

వ్యయం-5 విశాఖ 4, అనూరాధ 1,2,3,4, జ్యేష్ఠ 1,2,3,4 అవమానం-6

సంతాన పరమైన ఆందోళనలు లేదా మానసిక ఒత్తిడి కొంత ఎదురయ్యే అవకాశం ఉంది.జూన్ నుండి ఆటంకాలన్నీ తొలగిపోతాయి.వృత్తి, ఉద్యోగాల్లో ఉన్న వారికి ప్రమోషన్లు లేదా జీతాల పెంపు వంటి శుభ పరిణామాలు జూన్ తర్వాతే బలంగా కనిపిస్తున్నాయి.వ్యాపారస్తులు కొత్త భాగస్వామ్యాల విషయంలో జాగ్రత్త వహించాలి, అయితే విదేశీ వ్యాపారాలు లేదా ఎగుమతులు చేసే వారికి భారీ లాభాలు ఉంటాయి. కుటుంబంలో శుభకార్యాల సందడి ఉంటుంది. విద్యార్థులకు ఉన్నత విద్య పట్ల ఆసక్తి పెరుగుతుంది, ముఖ్యంగా పరిశోధన చేసే వారికి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభిస్తుంది.ఆధ్యాత్మిక చింతన పెరుగుతుంది, ఆరోగ్య విషయాలలో ఇబ్బందులు రావచ్చు.

## ధనస్సు రాశి




ఆదాయం-14 | రాజపూజ్యం-1

వ్యయం-11 | అవమానం-2

మూల 1,2,3,4, పూర్వాషాఢ 1,2,3,4, ఉత్తరాషాఢ 1

ఆటంకాలన్నీ చిటికెలో తొలగిపోతాయి.జూన్ నుండి అకస్మిక ధనలాభం మరియు ఇన్సూరెన్స్ లేదా పాత ఇన్వెస్ట్‌మెంట్ల నుండి భారీ ఆదాయం పొందుతారు.వృత్తి, ఉద్యోగాల్లో స్థిరత్వం ఉంటుంది గతంలో మిమ్మల్ని ఇబ్బంది పెట్టిన సహోద్యోగులు లేదా ప్రత్యర్థులు మీ ప్రతిభను చూసి మౌనంగా ఉండిపోతారు.ఆర్థికంగా ఈ ఏడాది బాగుంటుంది.వ్యాపారస్తులకు ఈ సంవత్సరం నిలకడగా ఉంటుంది కొత్త మార్కెట్లను అన్వేషించడానికి మరియు టెక్నాలజీని వ్యాపారంలో ప్రవేశపెట్టడానికి ఇది మంచి సమయం.గృహ వాతావరణం సౌఖ్యంగా ఉంటుంది.విద్యార్థులు కష్టపడితేనే ఫలితం ఉంటుంది.సామాజికంగా మీ గౌరవం పెరుగుతుంది, ఆధ్యాత్మిక మరియు సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని కీర్తి ప్రతిష్టలు గడిస్తారు.ఆరోగ్య పరంగా ఇబ్బంది పెట్టవచ్చు.

## మకర రాశి



ఆదాయం-2 | రాజపూజ్యం-1

వ్యయం-8 | అవమానం-2

ఉత్తరాషాఢ 2,3,4, శ్రవణం 1,2,3,4, ధనిష్ఠ 1,2

పనుల్లో వేగం పెరుగుతుంది.వఅత్తి, ఉద్యోగాల్లో మీరు చాకచక్యంగా వ్యవహరించి పెద్ద సమస్యల నుండి గట్టెక్కుతారు. జూన్ నుండి సమాజంలో హోదా, గౌరవం అనూహ్యంగా పెరుగుతాయి.ఆర్థికంగా చాలా అనుకూలం రావాల్సిన బకాయిలు వసూలవుతాయి మరియు కొత్త ఆదాయ మార్గాలు అన్వేషించడంలో విజయం సాధిస్తారు.వ్యాపారస్తులకు ఇది అభివృద్ధి కాలం భాగస్వామ్య వ్యాపారాలు లాభిస్తాయి మరియు వ్యాపార విస్తరణ కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. కుటుంబంలో సంతోషకరమైన వాతావరణం ఉంటుంది. విద్యార్థులు పోటీ పరీక్షల్లో అగ్రస్థానంలో నిలుస్తారు. ఉన్నత విద్యాభ్యాసం కోసం విదేశాలకు వెళ్లే ప్రయత్నాలు సఫలమవుతాయి.గతంలో మిమ్మల్ని వేధించిన కోర్టు వివాదాలు లేదా ఆస్తి తగాదాలు మీకు అనుకూలంగా పరిష్కారమయ్యే సూచనలు బలంగా ఉన్నాయి.ఆరోగ్యపరంగా గతం కంటే మెరుగ్గా ఉంటుంది.

## కుంభ రాశి



ఆదాయం-2 | రాజపూజ్యం-4

వ్యయం-8 | అవమానం-2

ధనిష్ఠ 3,4, శతభిషం 1,2,3,4, పూర్వాభాద్ర 1,2,3

పనుల్లో జాప్యం మరియు శారీరక శ్రమ అధికంగా ఉండే అవకాశం ఉంది. ఆర్థికంగా ఆదాయం పర్వాలేదనిపించినా, కుటుంబ అవసరాలు లేదా ఆరోగ్య పరమైన ఖర్చులు పెరగకుండా బడ్జెట్ ప్లాన్ చేసుకోవడం అవసరం.జూన్ నుండి శత్రువుల పట్ల అప్రమత్తంగా ఉండాలి, అయితే రుణ విముక్తి కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి.వ్యాపారస్తులకు పోటీ పెరగొచ్చు కొత్త పెట్టుబడుల విషయంలో తొందరపాటు పనికిరాదు, స్థిరమైన నిర్ణయాలు మాత్రమే లాభిస్తాయి.విద్యార్థులకు ఏకాగ్రత లోపించే అవకాశం ఉంది, లక్ష్యాలను చేరుకోవడానికి గతంలో కంటే రెట్టింపు కఅషి చేయాల్సి ఉంటుంది.ప్రయాణాల సమయంలో జాగ్రత్త అవసరం, ముఖ్యంగా రాత్రి వేళల్లో వాహనాలు నడిపేటప్పుడు అప్రమత్తంగా ఉండటం చాలా ముఖ్యం.ఆరోగ్య పరంగా ఇబ్బంది పెట్టవచ్చు.

## మీన రాశి



ఆదాయం-14 | రాజపూజ్యం-7

వ్యయం-11 | అవమానం-2

పూర్వాభాద్ర 4 ఉత్తరాభాద్ర 1,2,3,4, రేవతి 1,2,3,4

పనుల్లో జాప్యం, మానసిక ఆందోళన కలిగినా జూన్ తర్వాత పరిస్థితులు అనుకూలంగా మారుతాయి.వఅత్తి, ఉద్యోగాల్లో కష్టానికి తగ్గ ఫలితం కోసం నిరీక్షణ తప్పదు సహోద్యోగులతో వాదనలకు దిగకుండా ఓపికతో వ్యవహరించడం శ్రేయస్కరం.జూన్ నుండి "రాజయోగం" పడుతుంది. సంతాన ప్రయత్నాలు ఫలించి ఇంట్లో శుభకార్యాలు జరుగుతాయి.ఆర్థికంగా ఆదాయం పెరుగుతుంది, ముఖ్యంగా గతంలో నిలిచిపోయిన బకాయిలు వసూలు అవుతాయి. జూన్ తర్వాత కొత్త ఒప్పందాలు కుదుర్చుకోవడానికి ,వ్యాపారాన్ని విస్తరించడానికి ఇది మంచి సమయం.విద్యార్థులకు ఇది అత్యుత్తమ కాలం పోటీ పరీక్షల్లో అద్భుత విజయం సాధిస్తారు. కుటుంబంలో ఉన్న చిక్కులు తొలగి సఖ్యత పెరుగుతుంది. ఆరోగ్య పరంగా అలసట ఉండవచ్చు.

చేయుదురు. కొత్త గణితం వల్ల విద్యార్థులకు ఇబ్బందులు, అంతుచిక్కని రోగములవల్ల సైంటిస్టులకు పెద్ద సమస్య. గ్యాస్ ధర తగ్గును. పెట్రోల్ పెరుగును. టి.వి. చానల్ ఒకటి మటుమాయం. ఆకలిచావులు, ఆత్మహత్యలు పెరుగును. ప్రముఖులు, కుంభకోణములలో చిక్కుకొందురు. ప్రభుత్వ వైద్య సేవల వల్ల, ప్రజలకు ఊరట. విదేశీ డాలర్ రేటు పెరుగును. రెవెన్యూ శాఖలో అపశృతి, కొత్త పదకాలతో దేశ రాష్ట్ర ప్రజలు సంతోష వెల్లువ. విద్యుత్ ధర పెరుగును. హస్తినలో మంత్రివర్గ పోరు. సినీపరిశ్రమ ప్రముఖులపై వదంతులు, పెద్ద ఎత్తున అధికార బదిలీలు ప్రవేటు వైద్యాలయంలో పెద్ద కుంభకోణం. అన్నిరకముల వాహనముల చార్జీలు పెరుగును. రాజకీయ సమీకరణములు తలక్రిందులగుతాయి. అశ్లీలకరమైన విషయాలు వెలుగులోకి వచ్చును. కొన్ని రాష్ట్రాలలో హింసాకాండలు. షేర్స్ మందకోడి.

## రాజాది నవ నాయకులు

### రాజు - గురుడు

ద్విజాతయ:కర్మ రతాస్సధర్మా స్సన్మార్గగా నీతివిధో నరేంద్రా:। సుభిక్షమారోగ్య సుఖం ప్రజానాం సువృష్టిరబ్ధాధి పతౌ సురేజ్యే ॥

గురుడు రాజైనందువలన బ్రాహ్మణులకు మంచి కార్యక్రమములు చేస్తూ ధర్మపరులుగా ఉందురు. రాజులు నీతి నియమాలతో ఉంటారు. మంచి పంటలు పండి ప్రజలు క్షేమంగాను, ఆరోగ్యంగాను ఉంటారు.

### మంత్రి - కుజుడు

పురగ్రామ వనాదీని దహ్యంతే వహ్నినాభృశం। మందవృష్టి ర్భవేద్యుద్ధం మంత్రీస్యా ద్భూమి నందన: ॥

కుజుడు మంత్రియైనందువలన పట్టణ, గ్రామ, అటవీ ప్రాంతములయందు అగ్ని ప్రమాదాలు, తక్కువ వానలు, దేశాల మధ్య యుద్ద వాతావరణం.

### సేనాధిపతి - చంద్రుడు

అతివర్ష మతీవార్ఘ మరోగా స్సుఖినో జనా:। బహు క్షీర ప్రదాగావశ్చంద్రే సేనాధిపే సతి ॥

చంద్రుడు సేనాధిపతి అయినందువలన ఎక్కువ వానలు ఎక్కువ ధరలు ఉంటాయి. ప్రజారోగ్యము, సుఖము. గోవులు సంవృద్ధిగా పాలు ఇస్తాయి.

### సస్యాధిపతి - గురుడు

యవ గోధుమా చణకా: ఫలితాశ్చ భవంతిహి। పీత ధాత్రీచ ఫలితా గురౌ సస్యాధిపే సతి ॥

గురుడు సస్యాధిపతి అయినందువలన యవలు, గోధుమలు, శెనగలు బాగుగా పండుతాయి. పసుపురంగు నేల చక్కగా ఫలించును.

### ధాన్యాధిపతి - బుధుడు

మధ్య వృష్టి ర్మంద సస్యం మేఘువాతేని పీడితా: । త్రాస స్సర్వ నృపాణాంచ బుధే ధాన్యాధిపే సతి ॥

బుధుడు ధాన్యాధిపతి అయినందువలన మధ్యవృష్టి, పంటలు మధ్యమముగా పండును, వాయుపీడిత మేఘములు ఏర్పడును. దేశాధిపతులు బయభ్రాంతులకు లోనగుతారు.

### అర్ఘాధిపతి - చంద్రుడు

సువృష్టి సర్వ సస్యానా మభివృద్ధిశ్చ జాయతే । మహతీచార్ఘ వృద్ధిస్స్యా చ్చంద్రే చార్ఘాధిపే సతి॥

చంద్రుడు అర్ఘాధిపతి అయినందువలన అన్ని పంటలు సంవృద్ధిగా పండును. అన్ని వస్తువుల ధరలు పెరుగుతాయి.

### మేఘాధిపతి - చంద్రుడు

సువృష్టి స్సర్వ దేశానాం ఫలితా ధాన్య జాతయ:। బహు క్షీరప్రదా గావ: చంద్రే మేఘాధిపే సతి ॥

చంద్రుడు మేఘాధిపతి అయినందువలన దేశంలో అనేక రకాల ధాన్యాలు చక్కగా పండుతాయి. పశువులు చక్కగా పాలు ఇస్తాయి.

### రసాధిపతి - శని

ఘృత తైల గుడ క్షౌద్రా: యేచాన్యే రస జాతయ:। శూన్యార్ఘం యాంతితే సర్వే శనౌయది రసాధిపే॥

శని రసాధిపతి అయినందువలన నెయ్యి, నూనె, బెల్లం, తేనె మెదలగు రసజాతి వస్తువులకు ధరలు తగ్గును.

### నీరసాధిపతి - గురుడు

పూగీ ఫలాన్యఖిల రత్న సువర్ణధాన్యకార్పాస చర్మ కుసుమాని చందనంచ । వృద్ధిం యయుర్ద్విజగణా సుఖినోభవంతి భూావమౌచనీరనవతౌ సురరాజమాజ్యే॥

గురుడు నీరసాధిపతి అయినందువలన రత్నములు, బంగారం, ధాన్యం, పువ్వులు, పత్తి, తోళ్ళు, గంధాదులకు సంవృద్ధి. బ్రాహ్మణులకు సుఖ సంతోషాలు.